RNI-TELTEL/2017/72695

3 సెప్టెంబర్ 2023

# శుభ తెలంగాణ

ఆదివారం | మేడ్చల్

ఎడిటర్: చంద్రశేఖర్

సంపుటి : 6, సంచిక :180

వెల:3 రూ/-

www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## 'డబుల్ ఇంజన్'లో అన్నీ ట్రబుల్సే



హైదరాబాద్(శుభ తెలంగాణ): రాష్ట్రంలో కొందరు నేతలు డబుల్ ఇంజన్ ప్రభుత్వం రావాలని మాట్లాడుతున్నారని... డబుల్ ఇంజన్ సర్కార్ ఉన్న రాష్ట్రాల్లో నిరుపేదలకు డబుల్

వివరాలు 2లో..

## డిసెంబరు-జనవరిల్లోనే..!

### పాక్షిక జమిలి దిశగా అడుగులు

హైదరాబాద్(శుభ తెలంగాణ): పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో జమిలి బిల్లు పెడతారా? అది ఆమోదం పొందినా.. పొందకపోయినా లోక్‌సభను రద్దు చేస్తారా!? ఆ తర్వాత.. పాక్షిక జమిలి ఎన్నికలు డిసెంబరు-జనవరిల్లోనే జరిగే అవకాశాలు ఉన్నాయా!? ఈ ప్రశ్నలకు ఔను' అనే అంటున్నాయి రాజకీయ వర్గాలు. దేశవ్యాప్తంగా జమిలి ఎన్నికలు నిర్వహించాలని మోదీ సర్కారు భావిస్తున్న సంగతి తెలిసిందే. కానీ, ఇంత తక్కువ సమయంలో జమిలి సాధ్యమయ్యే అవకాశాలు లేవు. రామ్‌నాథ్ కోవింద్ కమిటీని శుక్రవారం నియమించి, శనివారం విధివిధానాలు ఖరారు చేసినా.. ఇంత భారీ కసరత్తుపై

వివరాలు 2లో..

- లోక్‌సభతోపాటు 10-12 రాష్ట్రాల అసెంబ్లీలకు
- రామ మందిరం ప్రారంభమూ ఆలోపే
- ప్రత్యేక సమావేశాల్లో మహిళా రిజర్వేషన్, ఓబీసీ వర్గీకరణ తదితర కీలక బిల్లులు
- శీతాకాల సమావేశాలు ఇక ఉండవని అంచనా





## దిల్లీ సే గల్లీ తక్..

- లోక్‌సభ, అసెంబ్లీ, పంచాయతీలకు ఒకేసారి ఎన్నికలు!
- 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' కమిటీ సభ్యుల పేర్లను వెల్లడించిన కేంద్రం
- అమిత్ షా, అధిర్ రంజన్, గులాంనబీ, హరీశ్‌సాల్వే తదితరులకు చోటు
- అవసరమైతే రాజ్యాంగ సవరణకు సిఫారసు.. హంగ్ స్థితికి పరిష్కారంపై దృష్టి
- కమిటీకి 7 విధివిధానాలు.. సాధ్యమైనంత త్వరగా నివేదిక ఇవ్వాలన్న కేంద్రం
- గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిన కేంద్ర న్యాయశాఖ
- 'జమిలి కమిటీ'లో ఉండను.. కమిటీ ఏర్పాటు కంటితుడుపు చర్య: అధిర్
- విధివిధానాల్లో కొన్ని..

వివరాలు 2లో..

## గజ్వేల్ మీ జాగీరా?



- ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ధ్వజం
- 'చలో గజ్వేల్'కు పిలుపునిచ్చిన బీజేపీ నేతల అరెస్ట్‌పై మండిపాటు
- జహీరాబాద్‌కు చెందిన పలువురు నేతలు బీజేపీలో చేరిక


వివరాలు 2లో..


## స్లీప్ మోడ్‌లోకి ల్యాండర్, రోవర్

### రాత్రిని తట్టుకోవడానికి వీలుగా ప్రక్రియ: ఇస్రో

హైదరాబాద్(శుభ తెలంగాణ): : సూర్యుడిపై అధ్యయనానికి చేపట్టిన ఆదిత్య-ఎల్1 తన ప్రయాణాన్ని ప్రారంభించిన రోజే జాబిల్లిపై పరిశోధనలు సాగిస్తున్న చంద్రయాన్-3 మరో కీలక మైలురాయిని అధిగమించింది. ప్రజ్ఞాన్ రోవర్ చంద్రుడి ఉపరితలంపై 100 మీటర్ల దూరం విజయవంతంగా ప్రయాణం పూర్తిచేసింది. ఇది మరింత ముందుకు వెళ్తున్నట్లు పేర్కొంటూ ఇస్రో శనివారం ట్వీట్ చేసింది. రోవర్ ప్రయాణించిన మార్గాన్ని చూపించే చిత్రాన్ని పోస్టు చేసింది. "ప్రజ్ఞాన్ 100 నాటౌట్" అని ఇస్రో పేర్కొంది.

వివరాలు 2లో..





## ఆదిత్య అదుర్స్

- నిప్పులు చిమ్ముతూ నిప్పుల గుండానికి..
- ఆదిత్య-ఎల్1లో తొలి ఘట్టం విజయవంతం
- ఉపగ్రహాన్ని భూకక్ష్యలోకి చేర్చిన పీఎస్ఎల్వీ-సీ57
- నాలుగు దశల్లో గురి తప్పకుండా దూసుకెళ్లిన రాకెట్
- భూకక్ష్యలో తిరుగుతూ ఆపై సూర్యుడి వైపు పయనం
- 125 రోజుల అనంతరం ఎల్1 కక్ష్యలోకి ఆదిత్య
- 'ప్రజ్ఞాన్' సెంచరీ జాబిల్లిపై రోవర్ 100 మీటర్ల ప్రయాణం
- అక్కడి నుంచి సూర్యుడిపై అధ్యయనం

చంద్రయాన్-3 విజయంతో భారత్ చరిత్ర సృష్టించింది. ఇక వాట్ నెక్స్ట్..? అనేలోపే.. ఇస్రో సూర్యుడిపై గురిపెట్టింది. తొలిసారిగా ఆదిత్యుడిపై అధ్యయనం కోసం ఆదిత్య-ఎల్1 ప్రయోగానికి శ్రీకారం చుట్టింది. 125 రోజులు.. 15 లక్షల కిలోమీటర్ల పాటు సాగే ఈ సుదీర్ఘ యాత్రలో తొలి అడుగు ఘనంగా పడింది. కోట్లాది భారతీయు ఆశలను మోసుకుంటూ నింగిలోకి ఎగిరిన పీఎస్ఎల్వీ-సీ57 రాకెట్ ఆదిత్య-ఎల్1ను నిర్దేశిత కక్ష్యలోకి చేర్చింది. దీంతో ఈ ప్రయోగం తొలి ఘట్టం విజయవంతమైనట్టు ఇస్రో ప్రకటించింది.

వివరాలు 2లో..

## హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో వర్షం..

### తెలంగాణకు ఆరెంజ్ అలర్ట్..

హైదరాబాద్(శుభ తెలంగాణ): వర్షాకాలంలో వేసవి తరహా తాపాన్ని అనుభూతి చెందుతున్న తెలంగాణ ప్రజలకు కాస్త ఉపశమనం లభించింది. ఆదివారం రాత్రి నుంచి రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ఈ వర్షాలు పడుతున్నాయని వాతావరణశాఖ తెలిపింది. తెలంగాణలో రెండు రోజులపాటు భారీ నుంచి అతిభారీ వానలు కురుస్తాయని సూచించింది. గంటకు 30 కిలోమీటర్లు వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని అప్రమత్తం చేసింది.

**తెలంగాణకు ఆరెంజ్ అలెర్ట్..**

తెలంగాణ రాష్ట్రానికి వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ ప్రకటించింది. అల్పపీడనం ప్రభావంతో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఇదిలావుండగా అల్పపీడనం ప్రభావంతో హైదరాబాద్ నగరవ్యాప్తంగా వాతావరణం మారిపోయింది. పలు ప్రాంతాల్లో భారీగా వర్షం కురుస్తోంది. గచ్చిబౌలి, మాదాపూర్, హైటెక్ సిటీ, కృష్ణానగర్, ఫిలింగర్, అమీర్‌పేట్, పంజాగుట్ట, ఎస్ఆర్ నగర్, షేక్‌పేట్, మణికొండ, రాయదుర్గం, మెహదీపట్నం, టోలిచౌకి, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్‌తోపాటు చాలా ప్రాంతాల్లో జోరుగా వర్షం కురుస్తోంది.

వివరాలు 2లో..




## గ్రేటర్ హైదరాబాద్‌లో..

# 11,700 ఇండ్ల పంపిణీ

- 9 ప్రాంతాల్లో అందజేసిన మంత్రులు, లీడర్లు
- ఆర్టీసీ బస్సుల్లో లబ్ధిదారుల తరలింపు.. కొన్నిచోట్ల ఆందోళనలు, అడ్డగింతలు
- బహదూర్‌పల్లిలో స్థానికుల ఆందోళన..
- కొన్ని రాజకీయ కుక్కలు మొరుగుతున్నాయన్న మంత్రి తలసాని

హైదరాబాద్(శుభ తెలంగాణ): గ్రేటర్ హైదరాబాద్‌లో 11,700 డబుల్ బెడ్రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం అందజేసింది. శనివారం 9 ప్రాంతాల్లో మంత్రులు, మేయర్, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ఈ మేరకు ఇండ్లను పంపిణీ చేశారు. ఇటీవల లాటరీ ద్వారా ఎంపిక చేసిన లబ్ధిదారులను తెల్లవారుజామున డబుల్ బెడ్రూం ఇండ్ల సైట్ వద్దకు ప్రత్యేక బస్సుల్లో తరలించారు. ఇండ్లు రాని వారు ఆందోళన చేసే అవకాశం ఉండటంతో.. ఆయా ప్రాంతాల్లో ఎవరూ లోపలికి రాకుండా బారికేడ్లు ఏర్పాటు చేశారు. కొన్ని ప్రాంతాల్లో లబ్ధిదారుల కంటే ఎక్కువగా పోలీసులే కనిపించడం గమనార్హం. సనత్ నగర్, కుత్బుల్లాపూర్, కూకట్ పల్లి, కంటోన్మెంట్ నియోజకవర్గాలకు చెందిన 1,700 మంది లబ్ధిదారులకు ఇండ్లను కుత్బుల్లాపూర్‌లోని బహదూర్ పల్లిలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పంపిణీ చేశారు. ఈ విషయం తెలుసుకున్న జనం అక్కడికి భారీగా చేరుకున్నారు. తమకు ఇండ్లు ఎందుకివ్వలేదని మంత్రి తలసానిని అడ్డుకున్నారు. ఇక్కడి స్థానికులను కాదని కోర్ సిటీ నుంచి తీసుకొచ్చిన వాళ్లకు ఇండ్లు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ఘట్ కేసర్ లోని ప్రతాప సింగారంలో

వివరాలు 2లో..



# గ్రేటర్ హైదరాబాద్‌లో.. 11,700 ఇండ్ల పంపిణీ

- మొదటి పేజి తరువాయి

ఇండ్లను పంపిణీ చేసేందుకు వెళ్లిన డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ ని ఎంపీపీల ఫోరం అధ్యక్షుడు ఏనుగు సుదర్శన్ రెడ్డితో పాటు స్థానికులు నిలదీశారు. స్థానికులకి ఇవ్వకుండా ఎక్కడి నుంచే తీసుకొచ్చిన వారికి ఇండ్లను ఎలా ఇస్తారని ప్రశ్నించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మంఖాల్1లో నిర్మించిన 2,230 ఇండ్లను మంత్రి సబితా ఇంద్రారెడ్డి పంపిణీ చేశారు.

**అన్ని వసతులతో ఇండ్లు: మంత్రి తలసాని**

పేదలపై ఒక్క పైసా ఖర్చు లేకుండా అన్ని వసతులతో కూడిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేశామని మంత్రి తలసాని అన్నారు. బహదూర్ పల్లిలో ఇండ్ల పంపిణీ తర్వాత ఆయన మాట్లాడారు. "లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి రాజకీయ ప్రమేయం లేకుండా చూసుకున్నాం. దేశంలో ఇంత గొప్ప కార్యక్రమం ఎక్కడా లేదు. మొదటి విడతలో ఇండ్లు రానివారు ఆందోళన చెందవద్దు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు ఇస్తాం. మొదటి విడతలో 11,700 మందికి ఇండ్ల పంపిణీ చేస్తున్నాం. గ్రేటర్ పరిధిలో రూ.10 వేల కోట్ల వ్యయంతో లక్ష ఇండ్ల నిర్మాణం చేపట్టాం. కొందరు దుర్మార్గులు ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. వారి మాటలను నమ్మొద్దు. ఇళ్లు ఎప్పుడు ఇస్తారని కొన్ని రాజకీయ కుక్కలు మొరుగుతుంటాయి. కట్టినోళ్లకు మాకు తెలుసుకదా ఎప్పుడు ఇయ్యాల్నో." అని కోరారు.

**మేయర్ కాళ్లపై పడిన మహిళ**

డబుల్ బెడ్రూమ్ ఇండ్ల కేటాయింపులో స్థానికులకు అన్యాయం చేశారంటూ ఉప్పల్‌లో కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఆందోళనకు దిగారు. కాప్రాసర్కిల్ శ్రీరామ్‌నగర్ లో రోడ్డుపై బైఠాయించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మేయర్ విజయలక్ష్మి రావడానికి ముందే పోలీసులు వారిని అక్కడి నుంచి తరలించారు. తర్వాత ఇండ్ల కేటాయింపును మేయర్ చేపట్టారు. ఈ సమయంలో శ్రీరాం నగర్ కి చెందిన ఓ మహిళ "అమ్మా.. నాకు డబుల్ బెడ్రూమ్ ఇల్లు రాలేదు. చాలా పేద మహిళని.. నీ కాళ్లుమొక్కుతా. నాకు ఇల్లు ఇప్పించండి" అంటూ మేయర్ కాళ్లపై పడింది. తర్వాత మేయర్ మాట్లాడుతూ.. మొదటి విడతలో ఇల్లు రానివారు ఎలాంటి ఆందోళన చెందవద్దని, మొత్తం 6 విడతలు ఒక్కో విడతలో 12 వేల చొప్పున ఇండ్లు పంపిణీ చేస్తామని చెప్పారు. 15 రోజుల్లో మరో విడత పంపిణీ చేపడతామని అన్నారు. మరికొందరు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి, దశలవారీగా ఇండ్లు కేటాయిస్తామని తెలిపారు.

ధనికులు ఉండే ఏరియాల్లో పేదలకు ఇండ్లు: మంత్రి పట్నం

పటాన్?చెరు నియోజకవర్గంలో దాదాపు 30 వేల డబుల్ బెడ్రూం ఇండ్లను ప్రభుత్వం నిర్మించిందని, స్థానిక కోటా కింద 10 శాతం ఇండ్లను స్థానికులకు కేటాయిస్తామని మంత్రి పట్నం మహేందర్ రెడ్డి తెలిపారు. సంగారెడ్డి జిల్లా పటాన్?చెరు మండలం కర్ధనూర్?లో డబుల్ బెడ్రూం ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల పత్రాలను పంపిణీ చేశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గానికి చెందిన 500 మందికి లాటరీ ద్వారా కేటాయించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ధనికులు మాత్రమే ఉండే ఏరియాల్లో పేదలకు కూడా ఇండ్ల నిర్మించి ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్?కే దక్కుతుందన్నారు.

**మాది చేతల ప్రభుత్వం: హరీశ్ రావు**

రామచంద్రాపురం, వెలుగు: బీఆర్ఎస్‌ది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని మంత్రి హరీశ్ రావు అన్నారు. దేశంలో ఏ ప్రభుత్వం చేపట్టని సంక్షేమ పథకాలను తమ ప్రభుత్వం అమలు చేస్తోందని, అందుకే అభివృద్ధిలో తెలంగాణ నంబర్ వన్ స్థానంలో ఉందని చెప్పారు. సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూరులో లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇండ్లను పంపిణీ చేశారు. పటాన్?చెరు, శేరిలింగంపల్లి, ఖైరతాబాద్, నాంపల్లి, జూబ్లీహిల్స్, కార్వాన్, గోషామహల్ నియోజకవర్గాలకు చెందిన వారికి ఇండ్ల బ్లాకులను కేటాయించి, ఇంటి పత్రాలు అందజేశారు. మొదటి విడతలో ఒక్కో నియోజకవర్గానికి 500 ప్లాట్ల చొప్పున కేటాయించారు. కొల్లూరులో నిర్మించిన పేదల సముదాయం ఆసియాలోనే ఎక్కడా లేదని, రూ.60 లక్షల విలువైన ఒక్కో ఇంటిని పేదలకు ఇస్తున్నామన్నారు. గేటెడ్ కమ్యూనిటీ తరహాలో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.

# 'డబుల్ ఇంజన్'లో అన్నీ ట్రబుల్సే

- మొదటి పేజి తరువాయి

బెడ్రూం ఇళ్లను పంపిణీ చేస్తున్నారా అని ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి టి.హరీశ్‌రావు ప్రశ్నించారు. బీజేపీ అధికారంలో ఉన్న గుజరాత్, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో నిరుపేదలకు ఇలాంటి గృహాలు ఇవ్వట్లేదన్నారు. ఇచ్చిన మాట ప్రకారం నిరుపేదలకు ఆత్మగౌరవ గృహాలను పంపిణీ చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని చెప్పారు.

సంగారెడ్డి జిల్లా కొల్లూరులో నిర్మించిన డబుల్ బెడ్రూం గృహ సముదాయంలో శనివారం 11,700 ఇళ్లకు సంబంధించిన పట్టాలను పటాన్‌చెరువు, ఖైరతాబాద్, నాంపల్లి, జూబ్లీహిల్స్, కార్వాన్, శేరిలింగంపల్లి, గోషామహల్ నియోజకవర్గాలకు చెందిన లబ్దిదారులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో హరీశ్‌రావు మాట్లాడుతూ డబుల్ ఇంజన్ సర్కారు ఉన్న రాష్ట్రాల్లో అన్నీ ట్రబుల్సేనని ఎద్దేవా చేశారు. కొన్ని ప్రతిపక్ష పార్టీలు నిత్యం నినాదాలు, ధర్నాలు చేస్తున్నాయని, ఆయా పార్టీలు జీవితాంతం అలాగే ఉంటాయని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ సర్కార్ కేవలం మాటలకే పరిమితమవుతోందని విమర్శించారు.

కాంగ్రెస్ తీరుపైనా హరీశ్‌రావు విమర్శలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇల్లు నిర్మించుకొనే వారికి రూ. 60 వేలు ఇచ్చేదని, అందులో కొంత మొత్తం అప్పుగా ఉండేదని, దానిపై వడ్డీలు సైతం వసూలు చేసే వారన్నారు. ఇప్పుడు నయా పైసా ఖర్చు లేకుండా సుమారు రూ. 60 లక్షల విలువ చేసే డబుల్ బెడ్రూం ఇళ్లను ఉచితంగా అందిస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ పరిధిలోని ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, దానం నాగేందర్, కౌసర్ అహ్మద్, రాజాసింగ్ తదితరులు పాల్గొన్నారు.

**'డబుల్'ఇళ్లు దేశానికే ఆదర్శం: మంత్రి మహేందర్‌రెడ్డి**

దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీని చేపట్టారని సమాచార, పౌర సంబంధాలు, గనుల శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు మండలం కర్దనూరు గ్రామం ఫేజ్%--% 2లో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లను శనివారం రాజేంద్రనగర్, నార్సింగి, బైరాగిగూడకు చెందిన 500 మంది లబ్ధిదారులకు స్థానిక ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌తో కలిసి పంపిణీ చేశారు.

# ఆదిత్య అదుర్స్

బెంగళూరు, : అద్భుతం ఆవిష్కృతమైంది. ఇస్రో జైత్రయాత్రలో మరో ఘనత వచ్చి చేరింది. సూర్యుడిపై అధ్యయనం కోసం భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చేపట్టిన ఆదిత్య-ఎల్1 సోలార్ మిషన్‌లో తొలి ఘట్టం విజయవంతమైంది. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి శనివారం ఉదయం 11:50 గంటలకు ఆదిత్య-ఎల్1ను తీసుకుని నింగిలోకి ఎగిరిన పీఎస్ఎల్వీ-సీ57 రాకెట్ ఉపగ్రహాన్ని విజయవంతంగా నిర్దేశిత భూకక్ష్యలోకి చేరవేసింది. శుక్రవారం మధ్యాహ్నం 12:10 గంటలకు ప్రారంభమైన కౌంట్‌డౌన్ శనివారం ఉదయం 11:50 గంటలకు ముగియగానే షార్‌లోని రెండో ప్రయోగ వేదిక నుంచి పీఎస్ఎల్వీ-సీ57 రాకెట్ నిప్పులు చిమ్ముతూ నింగిలోకి ఎగిరింది. 63 నిమిషాలపాటు సాగిన ఈ ప్రయాణంలో నాలుగు దశలను సునాయాసంగా పూర్తిచేసుకున్న రాకెట్.. శిఖర భాగాన ఉన్న ఉపగ్రహాన్ని విజయవంతంగా కక్ష్యలోకి చేర్చింది. మిషన్ కంట్రోల్ సెంటర్‌లో సూపర్ కంప్యూటర్ల ద్వారా రాకెట్ గమనాన్ని వీక్షిస్తున్న ఇస్రో చైర్మన్ సోమనాథ్.. ఆదిత్య-ఎల్1 మిషన్ ప్రయోగం విజయవంతమైందని ప్రకటించారు. అక్కడే ఉన్న కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్‌ను, శాస్త్రవేత్తలను ఆలింగనం చేసుకుని సంతోషం వ్యక్తం చేశారు. ఆదిత్య-ఎల్1 ఉపగ్రహం భూకక్ష్యలోనే 16 రోజుల పాటు తిరుగుతుంది. ఇలా భూమి చుట్టూ నాలుగుసార్లు తిరిగిన తరువాత సూర్యుడి దిశగా పయనించనుంది. ఆదిత్య-ఎల్1 మొత్తం 125 రోజులపాటు ప్రయాణించి సూర్యుడి దిశగా ఉన్న ఎల్-1 బిందువు ఉన్న లాగ్రేంజియన్ కక్ష్యలోకి చేరుకుంటుంది. 15 లక్షల కిలోమీటర్ల దూరంలోని ఈ ప్రదేశంలోకి భారత్ ఉపగ్రహ ప్రయోగం చేపట్టడం ఇదే తొలిసారి.

**63 నిమిషాలు ఎందుకంటే..?**

సాధారణంగా పీఎస్ఎల్వీ రాకెట్లు.. నింగిలోకి దూసుకెళ్లిన 25 నిమిషాల్లోనే వ్యోమనౌకలను నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెడతాయి. కానీ.. పీఎస్ఎల్వీ-సీ57 రాకెట్ మాత్రం దీనికోసం ఏకంగా 63 నిమిషాల సమయం తీసుకుంది. ఆ తర్వాతే రాకెట్ నుంచి ఆదిత్య-ఎల్1 విడిపోయింది. ఇప్పటి వరకు ఇస్రో చేపట్టిన పీఎస్ఎల్వీ సుదీర్ఘ మిషన్లలో ఇది కూడా ఒకటి. దీనికి కారణం ఏమిటనే ప్రశ్నకు విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ (వీఎస్ఎస్‌సీ) డైరెక్టర్ ఎస్ ఉన్నికృష్ణన్ నాయర్ సమాధానమిచ్చారు. "వ్యోమనౌక ఒక నిర్దిష్ట ఏవోపీ (ఆర్గుమెంట్ ఆఫ్ పెరిజీ)ని కోరుతుంది. ఏవోపీని ఎదుర్కొనేందుకు పీఎస్ఎల్వీ రాకెట్ చివరి దశ (పీఎస4)ను ఒకేసారి చేపట్టలేదు. సాధారణ కక్ష్యకు చేరినప్పుడు పీఎస4ను 30 సెకన్లపాటు మండించి... ఆ తర్వాత మనకు అవసరమైన ఏవోపీ వచ్చేవరకు అక్కడే వేచి ఉండాల్సి వచ్చింది. ఆ తర్వాత రాకెట్ నుంచి స్పేస్ క్రాఫ్ట్ విడిపోవడానికి ముందు పీఎస4ను మళ్లీ మండించాం. ఏవోపీ సాధించిన తర్వాతే ఉపగ్రహం విడిపోతుంది కాబట్టి దీనికి 63 నిమిషాల సమయం పట్టింది' అని చెప్పారు.

**సూర్యుడికి ఎంత దగ్గరగా వెళ్తుందంటే..?**

ఇస్రో ప్రయోగించిన చంద్రయాన్-3 చందమామ ఉపరితలంపై దిగింది. అయితే ఆదిత్య-ఎల్1 మాత్రం సూర్యుడిపై దిగదు. ఎందుకంటే అక్కడ మండే ఉష్ణోగ్రతలను ఇది తట్టుకోలేదు. అందుకే సూర్యుడిని పరిశీలించేందుకు దీన్ని సూర్య-భూ వ్యవస్థ కక్ష్యలోనే ఉంచనున్నారు. భూమి నుంచి సూర్యుడికి మధ్య దూరం 15 కోట్ల కిలోమీటర్లు కాగా.. ఆదిత్య-ఎల్1 వెళ్లేది 15 లక్షల కిలోమీటర్ల వరకు మాత్రమే. అంటే భూమి నుంచి సూర్యుడికి మధ్య ఉన్న దూరంలో ఇది ఒక వంతు మాత్రమే. అక్కడి లాగ్రేంజియన్ (ఎల్1) కక్ష్య నుంచి ఇది సూర్యుడిపై పరిశోధనలు చేస్తుంది. ఆదిత్య-ఎల్1లో ఉండే ఏడు పేలోడ్లు సూర్యుడి పొరలైన ఫొటోస్పియర్, క్రోమోస్పియర్, సౌర కరోనాను అధ్యయనం చేస్తాయి. అలాగే సౌర జ్వాలలు, సౌర రేణువుల గురించి ఎన్నో అంశాలను శోధిస్తాయి.

**రోజుకి 1440 ఫొటోలు పంపే వీఈఎల్‌సీ**

ఆదిత్య-ఎల్1 మొత్తం ఏడు పేలోడ్లను తీసుకుని నింగిలోకి ఎగిరింది. వాటిలో ముఖ్యమైనది. విజిబుల్ ఎమిషన్ లైన్ కరోనాగ్రాఫ్ (వీఈఎల్‌సీ). ఈ మిషన్‌లో ఇదే అత్యంత క్లిష్టమైన సాధనం. దీని బరువు 190 కిలోలు. ఇది నిర్దేశిత కక్ష్యకు చేరుకున్నాక రోజుకు 1440 ఫొటోలు తీసి ఇస్రోకు పంపుతుంది. ఇది ఐదేళ్లపాటు సేవలందిస్తుంది. ఇంధనం మిగిలి ఉంటే మరింత ఎక్కువ కాలం పనిచేస్తుంది. దీంతోపాటు మరో ఆరు పేలోడ్లు దీనిలో ఉన్నాయి. సోలార్ అల్ట్రావైలెట్ ఇమేజింగ్ టెలిస్కోప్... అనేది సూర్యుడిలోని ఫొటోస్పియర్, క్రోమోస్పియర్ ప్రాంతాలను చిత్రీకరిస్తుంది. తద్వారా సౌర రేడియోధార్మికతను కొలుస్తుంది. సోలార్ లో ఎనర్జీ ఎక్స్‌రే స్పెక్ట్రోమీటర్ (సొలెక్సెస్), హై ఎనర్జీ ఎల్1 ఆర్బిటింగ్ ఎక్స్‌రే స్పెక్ట్రోమీటర్ (హెచ్‌ఈఎల్1 ఓస్).. ఈ రెండూ సూర్యుడి నుంచి వెలువడే ఎక్స్‌రే జ్వాలలను అధ్యయనం చేస్తాయి. ఆదిత్య సోలార్ విండ్ పార్టికల్ ఎక్స్‌పెరిమెంట్ (ఆస్పెక్స్), ప్లాస్మా ఎనలైజర్ ప్యాకేజ్ ఫర్ ఆదిత్య (పాపా).. ఈ రెండు పరికరాలు సౌర గాలులు, ఆవేశిత అయాన్లు, వాటిలో శక్తి విస్తర తీరుని పరిశీలిస్తాయి. ఇక మాగ్నెటోమీటర్.. ఎల్1 బిందువు వద్ద అయస్కాంత క్షేత్రాలను అధ్యయనం చేస్తుంది.

**ఆదిత్య-ఎల్1 ఎందుకు..?**

భారత దేశపు మొట్టమొదటి సౌర అన్వేషణ మిషన్‌కు ఇస్రో ఆదిత్య-ఎల్1 అని పేరు పెట్టింది. సూర్యుడిపై అధ్యయనం చేయడం ఈ మిషన్ ప్రధాన లక్ష్యం. సంస్కృతంలో ఆదిత్య అంటే సూర్యుడు. ఇక ఎల్1 అనేది సూర్య-భూమి వ్యవస్థలో కీలకమైన స్థానమైన లాగ్రేంజ్ పాయింట్1ను సూచిస్తుంది. ఇది భూమికి 15 లక్షల కిలోమీటర్ల దూరంలో ఉంది. అందుకే ఈ మిషన్‌కు ఆదిత్య-ఎల్1 అనే పేరుపెట్టారు. 'ఎల్1 అనేది సూర్యుడు, భూమి వంటి రెండు ఖగోళ వస్తువుల గురుత్వాకర్షణ బలాలు సమతాస్థితిలో ఉన్న అంతరిక్షంలోని ఒక ప్రదేశం. దీనివల్ల అక్కడ ఉంచిన ఒక వస్తువు రెండు ఖగోళ వస్తువులకు సంబంధించి సాపేక్షంగా స్థిరంగా ఉంటుంది' అని ఇస్రో పేర్కొంది.

**కిక్కిరిసిన విజిటర్స్ గ్యాలరీ**

ఆదిత్య-ఎల్1 ప్రయోగ నేపథ్యంలో షార్‌లో సందడి వాతావరణం నెలకొంది. ఎండ మండిపోతున్నా లెక్కచేయకుండా గొడుగులు వేసుకొని మరీ షార్‌కు జనం క్యూ కట్టారు. ఏపీ, తమిళనాడు, తెలంగాణ తదితర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో హాజరై గ్యాలరీ నుంచి ప్రయోగాన్ని వీక్షించారు. సందర్శకుల కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసింది.

# ఢిల్లీ సే గల్లీ తక్..

న్యూఢిల్లీ, : లోక్‌సభ, అసెంబ్లీలే కాదు.. మునిసిపాలిటీలు, గ్రామ పంచాయతీలకు కూడా దేశమంతటా ఒకేసారి ఎన్నికలు జరగాలని కేంద్రం భావిస్తోంది. ఈ మేరకు ఒకే ఓటరు జాబితా, ఒకే ఓటరు కార్డు ఉండాలని అభిలషిస్తోంది. జమిలి ఎన్నికల దిశగా కసరత్తును కేంద్రం వేగవంతం చేసింది. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' కమిటీని ఏర్పాటు చేసిన ప్రభుత్వం.. శనివారం ఆ కమిటీ సభ్యుల పేర్లను కూడా ప్రకటించింది. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, కాంగ్రెస్ లోక్‌సభాపక్ష నేత అధీర్ రంజన్ చౌదరి, జమ్మూకశ్మీర్ నేత గులాం నబీ ఆజాద్, 15వ ఆర్థికసంఘం మాజీ చైర్మన్ ఎన్‌కే సింగ్, లోక్‌సభ మాజీ సెక్రటరీ జనరల్ సుభాష్ కశ్యప్, సీనియర్ న్యాయవాది హరీశ్‌సాల్వే, మాజీ విజిలెన్స్ కమిషనర్ సంజయ్ కొఠారీ ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారని తెలిపింది. కేంద్ర న్యాయశాఖ సహాయమంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్ ప్రత్యేక ఆహ్వానితుడిగా కమిటీ సమావేశాలకు హాజరవుతారని, కేంద్ర న్యాయశాఖ కార్యదర్శి నితిన్ చంద్ర కమిటీకి కార్యదర్శిగా వ్యవహరిస్తారని ప్రభుత్వం పేర్కొంది. ఈ మేరకు కేంద్ర న్యాయశాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలు, మునిసిపాలిటీలు, పంచాయతీలకు ఏకకాలంలో ఎన్నికల నిర్వహణపై ఈ కమిటీ అధ్యయనం చేస్తుందని, అందుకు అవసరమైన రాజ్యాంగ సవరణలను సిఫారసు చేస్తుందని పేర్కొంది. కమిటీ కార్యాచరణ తక్షణం అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. అయితే, కమిటీ తన నివేదికను అందించడానికి నిర్దిష్టమైన కాలపరిమితిని విధించలేదు. సాధ్యమైనంత త్వరగా నివేదిక అందించాలని సూచించింది. ఈ మేరకు కమిటీకి ఏడు విధివిధానాలను కేంద్రం ఖరారు చేసింది.

**విధివిధానాలు ఇవే...**

జమిలి ఎన్నికల విధానం కొనసాగడానికి తగిన రక్షణ చర్యలను సిఫారసు చేయడం. జమిలి విధానానికి విఘాతం కలగకుండా ఉండేందుకు అవసరమైన రాజ్యాంగ సవరణలను ప్రతిపాదించడం.

జమిలి ఎన్నికల నిర్వహణకు అవసరమైన మానవ వనరులు, ఈవీఎంలు, వీవీప్యాట్ యంత్రాల వంటి వాటిపై అధ్యయనం లోక్‌సభ, అసెంబ్లీ, మున్సిపాలిటీలు, పంచాయతీలకు ఒకే ఓటరు జాబితా, ఎన్నికల గుర్తింపు కార్డు జారీపై విధివిధానాలను సిఫారసు చేయడం.

పదే పదే ఎన్నికలతో అనేక ఇబ్బందులు

ప్రస్తుతం దేశంలో దాదాపు ప్రతీ ఏటా ఏదో ఒక దగ్గర ఎన్నికలు జరుగుతూనే ఉండడంతో ప్రభుత్వం భారీగా ఖర్చు చేయాల్సి వస్తోందని కేంద్రం వివరించింది. సుదీర్ఘకాలం ఎన్నికల కోడ్ అమల్లో ఉండడం వల్ల అభివృద్ధికి ఆటంకం కలుగుతోందని తెలిపింది. ఈ నేపథ్యంలోనే జమిలి ఎన్నికలు నిర్వహించాలని లా కమిషన్ తన 170వ నివేదికలో సిఫారసు చేసిందని గుర్తు చేసింది. దేశంలో రెండు దశల్లో ఎన్నికల నిర్వహణపై న్యాయ, ప్రజాఫిర్యాదులు, సిబ్బంది శాఖ పార్లమెంటరీ స్థాయీ సంఘం 2015 డిసెంబరులో నివేదిక సమర్పించిందని పేర్కొంది. వాటి కొనసాగింపుగానే జమిలిపై అధ్యయనానికి కమిటీ ఏర్పాటు చేసినట్టు పేర్కొంది.

## స్లీప్ మోడ్‌లోకి ల్యాండర్, రోవర్

- మొదటి పేజి తరువాయి

మరోవైపు చంద్రుడిపై రాత్రి ప్రారంభమయ్యే సమయం అసన్నమైన నేపథ్యంలో ఇస్రో అప్రమత్తమైంది. అక్కడి రాత్రి వాతావరణాన్ని తట్టుకోవడానికి వీలుగా ల్యాండర్‌ను, రోవర్‌ను స్లీప్ మోడ్‌లోకి పంపింది. 14 రోజుల తర్వాత అవి తిరిగి పనిచేస్తాయని ఇస్రో పేర్కొంది. కాగా, చంద్రుడిపై ఒక పగలు 14 రోజులు ఉంటుంది. ఆ తర్వాత రాత్రి మరో 14 రోజుల పాటు సాగుతుంది. సోలార్ ప్యానెళ్ల ద్వారా శక్తిని పొందుతూ విక్రమ్, ప్రజ్ఞాన్ పనిచేస్తాయి. ఒకసారి చీకటి పడితే అక్కడి ఉష్ణోగ్రత మైనస్ 180 డిగ్రీలకు పడిపోతుంది. ఈ సమయంలో ల్యాండర్, రోవర్ మనుగడ సాగించడం కష్టమే. అయితే, 14రోజుల తర్వాత చంద్రుడిపై తిరిగి సూర్యోదయం అయిన తర్వాత విక్రమ్, ప్రజ్ఞాన్, వాటిలోని పేలోడ్‌లు తిరిగి పనిచేసే అవకాశాలు చాలా స్వల్పం. ముఖ్యంగా విక్రమ్ యాక్టివేట్ అయితేనే భూమికి సంకేతాలు చేరతాయి.

## డిసెంబరు-జనవరిల్లోనే..!

- మొదటి పేజి తరువాయి

పక్షం రోజుల్లోనే కమిటీ నివేదిక సమర్పించే అవకాశాలు లేవు. ఒకవేళ సమర్పించినా ఐదు రాజ్యాంగ సవరణలు చేయడం, సగం రాష్ట్రాల ఆమోదం పొందడమూ సులువు కాదు. దాంతో, దశలవారీగా ఈ ఆలోచనను అమలు చేయాలని కోవింద్ కమిటీ ద్వారా ప్రభుత్వం నివేదిక తెప్పించుకునే అవకాశముందని అంటున్నారు. దాంతో, ఈ డిసెంబరు నుంచి వచ్చే డిసెంబరు మధ్యలో ఎన్నికలు జరగాల్సిన పది నుంచి 12 రాష్ట్రాల అసెంబ్లీలు, లోక్‌సభకు కలిపి పాక్షిక జమిలి ఎన్నికలు జరిపే విధంగా పావులు కదుపుతున్నట్లు విశ్లేషిస్తున్నాయి. ఈ ఏడాది నవంబరు-డిసెంబరులో మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీసగఢ్, తెలంగాణ, మిజోరాం రాష్ట్రాల ఎన్నికలు జరగాల్సి ఉండగా, వచ్చే ఏడాది మే- డిసెంబరు మధ్య ఆంధ్రపదేశ్, అరుణాచల్‌ప్రదేశ్, ఒడిసా, సిక్కిం, హరియాణ, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉంది. వచ్చే ఏడాది మే-డిసెంబరు మధ్య ఎన్నికలు జరపాల్సిన అసెంబ్లీలకు ముందస్తుకు సంబంధించి పెద్దగా ఇబ్బందులుండవని చెబుతున్నారు. నిబంధనల ప్రకారం ఆరు నెలల ముందు ఎప్పుడైనా ఎన్నికలు నిర్వహించవచ్చు. కానీ, ఈ ఏడాది నవంబరు- డిసెంబరుల్లో ఎన్నికలు జరగాల్సిన అసెంబ్లీలకు సంబంధించి సమస్య ఉత్పన్నమయ్యే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. ఉదాహరణకు, తెలంగాణ అసెంబ్లీ 2019 జనవరి 17న సమావేశమైంది. అంటే, 2024 జనవరి 16లోపు మళ్లీ ఇక్కడ సర్కారు కొలువు తీరాలి. లేకపోతే, రాష్ట్రపతి పాలన విధించాలి. పాక్షిక జమిలి ఎన్నికలు ఆలస్యమైతే తెలంగాణతోపాటు మధ్యప్రదేశ్, రాజస్థాన్ తదితర రాష్ట్రాల్లోనూ ఇదే సమస్య ఉత్పన్నమవుతుంది. అప్పుడు రాష్ట్రపతి పాలనకు ఆ రాష్ట్రాలు అంగీకరిస్తాయా!? అనేది ప్రశ్న. అంగీకరించకపోతే ఆ రాష్ట్రాల్లో షెడ్యూలు ప్రకారమే ఎన్నికలు జరపాలి. అప్పుడు పాక్షిక జమిలి ప్రయోగం విఫలమవుతుంది. ఇక్కడే మరో సమస్య తెరపైకి వస్తోంది. ఒకవేళ, సెప్టెంబరు చివర్లో లోక్‌సభను రద్దు చేసి ఎన్నికలకు వెళితే.. కేంద్ర మంత్రి మండలి ఉండదు కనక.. జనవరిలో వివిధ రాష్ట్రాల్లో రాష్ట్రపతి పాలన విధించడం కష్టమవుతుంది. ఈ నేపథ్యంలో, లోక్‌సభతోపాటు పది, 12 రాష్ట్రాల అసెంబ్లీలకు డిసెంబరు- జనవరిల్లోనే ఎన్నికలు జరిపేలా కేంద్రం పావులు కదుపుతోందని చెబుతున్నారు. కానీ, సెప్టెంబరు 18న లోక్‌సభను రద్దు చేసినా పాక్షిక జమిలి ఎన్నికలు పూర్తి చేయడానికి అప్పటికి వంద నుంచి 110 రోజుల గడువు ఉంటుంది. అంత తక్కువ సమయంలో ఇంత భారీ కసరత్తును పూర్తి చేయడం సాధ్యమేనా? అనే ప్రశ్నలూ ఎదురవుతున్నాయి.

**ప్రత్యేక సమావేశాల్లో పలు బిల్లులు..**

త్వరలో జరగనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో జస్టిస్ రోహిణి కమిషన్ సమర్పించిన ఓబీసీ వర్గీకరణ, మహిళా రిజర్వేషన్ తదితర కీలక బిల్లులను ప్రవేశపెట్టే అవకాశం ఉంది. అలాగే జమిలి ఎన్నికలపై చర్చ ఉండవచ్చని, 10-12 రాష్ట్రాల్లో పాక్షిక ఎన్నికలు జరపాలని మోదీ భావిస్తే పార్లమెంటు శీతాకాల సమావేశాలు జరగకపోవచ్చని అంటున్నారు.

**రామ మందిరం ప్రారంభమూ ముందుగానే!**

అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవం జరపకుండా మోదీ సార్వత్రిక ఎన్నికలకు వెళ్లే అవకాశాలు లేవని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. జనవరి రెండో వారం లేదా మూడో వారంలో రామమందిరం ప్రారంభమవుతుందని అయోధ్య రామమందిరం ట్రస్టు ఇప్పటికే ప్రకటించింది. రామ మందిరం ప్రారంభం సందర్భంగా పూజలో ప్రధాని మోదీ పాల్గొన్నా బీజేపీకి రాజకీయ ప్రయోజనం దక్కుతుందని ఆ పార్టీ వర్గాలు అంచనా. కానీ, పాక్షిక జమిలి ఎన్నికల నేపథ్యంలో ఈ ముహూర్తాన్ని కాస్త ముందుకు జరిపే అవకాశం ఉందని బీజేపీ వర్గాలు భావిస్తున్నాయి. రామ మందిరం ప్రారంభోత్సవాన్ని డిసెంబరులోనే నిర్వహించి, ఆ తర్వాతే ఉత్తరాది రాష్ట్రాల్లో ఎన్నికలు నిర్వహించే విధంగా కేంద్రం పావులు కదుపుతోందని అంచనాలు ఉన్నాయి.

## హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో వర్షం..

- మొదటి పేజి తరువాయి

చింతల్, సుచిత్రా, జీడిమెట్ల, బాలానగర్, కూకట్‌పల్లి సహా పలు ప్రాంతాల్లో వాన దంచికొడుతోంది. హైదరాబాద్ నగరమే కాకుండా తెలంగాణలోని పలు ప్రాంతాల్లో జోరు వాన కురుస్తోంది. వర్షం ప్రభావంతో నగరంలోని పలుప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

## గజ్వేల్ మీ జాగీరా?

హైదరాబాద్: 'గజ్వేల్ ఏమైనా మీ (కేసీఆర్) జాగీరా? మీకు నిజాం రాసిచ్చాడా లేక ఒవైసీ రాసిచ్చాడా? ఇంత బరితెగింపు ఎందుకు? 'అంటూ ముఖ్యమంత్రిపై కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కామారెడ్డి జిల్లా బీజేపీ నేత, నిజామాబాద్‌మాజీ జెడ్పీ చైర్మన్ వెంకట రమణారెడ్డి, ఇతర నేతలు గజ్వేల్‌లోఅభివృద్ధి జరిగిందో లేదో చూస్తామంటూ 'చలో గజ్వేల్'కు పిలుపునిస్తే పోలీసులు ఆయన్ను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

శనివారం హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో కిషన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ఈటల రాజేందర్, ఎం.రఘునందన్‌రావుల సమక్షంలో జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన పలువురు మాజీ ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు, విశ్వకర్మ సంఘం నాయకులు బీజేపీలో చేరారు. ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ డీసీసీబీ చైర్మన్ జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ చేరికల కార్యక్రమంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు.

**పాలన చివర్లో రుణమాఫీయా?**

గజ్వేల్‌లో నిజంగా రైతు ఆత్మహత్యలు లేకపోతే.. నియోజకవర్గంలోని దళితులందరికీ ప్రభుత్వం దళితబంధు పథకం అమలు చేయడంతోపాటు అర్హులందరికీ డబుల్ బెడ్రూం ఇళ్లు ఇచ్చి ఉంటే ఆ అభివృద్ధిని చూడాలనుకున్న బీజేపీ నేతలను ఎందుకు చూసి కేసీఆర్, బీఆర్ఎస్ నేతలు ఎందుకు భయపడుతున్నారని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. తమ నేతలపై కక్షపూరితంగా, దౌర్జన్యంగా వ్యవహరిస్తే బీఆర్ఎస్, కల్వకుంట్ల కుటుంబం తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని కిషన్‌రెడ్డి హెచ్చరించారు.

కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితబంధు, డబుల్ బెడ్రూం ఇళ్లు, బీసీలకు ఆర్థిక సాయం పథకాలు విఫలమయ్యాయన్నారు. నాలుగున్నరేళ్లపాటు రైతులను మోసం చేసి చివరి నిమిషంలో వారికి రుణమాఫీ చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. వచ్చే ఎన్నికల్లో రైతులు కేసీఆర్‌కు సరైన బుద్ధి చెబుతారని జోస్యం చెప్పారు. త్వరలోనే వెనుకబడిన వర్గాలు, వివిధ కుల సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పార్టీలో చేరబోతున్నారని చెప్పారు. కాగా, ఈ నెల 17 నుంచి ప్రధాని మోదీ జన్మదిన ఉత్సవాలను నిర్వహిస్తామని, తెలంగాణ విమోచన దినోత్సవాలను గ్రామగ్రామాన నిర్వహిస్తామని కిషన్‌రెడ్డి తెలిపారు.

**భారీగా చేరికలు: ఈటల**

జహీరాబాద్, పటాన్‌చెరు, సంగారెడ్డి, నారాయణ్‌ఖేడ్ నుంచి వివిధ పార్టీలకు చెందిన నేతలు త్వరలో తమ పార్టీలో భారీ స్థాయిలో చేరనున్నారని బీజేపీ రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ తెలిపారు. కొందరు కాంగ్రెస్ పార్టీని కృత్రిమంగా పైకి లేపే ప్రయత్నం చేస్తున్నారని, క్షేత్రస్థాయిలో ఎక్కడా ఆ పార్టీ లేదన్నారు.

## జీడిమెట్ల విల్లెజ్ ఘనంగా నల్ల పోచమ్మ అమ్మవారి వార్షికోత్సవాలు.





**కుత్బుల్లాపూర్ శుభ తెలంగాణ :**జీడిమెట్ల గ్రామంలోని కొలువు దీరిన శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ దేవాలయంలో వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించారు. తెల్లవారు జామున అమ్మవారికి అభిషేకం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం జీడిమెట్ల గ్రామానికి చెందిన తునికి కృష్ణారావు కుటుంబం సభ్యులు అమ్మవారికి వెండి కిరీటం దేవాలయానికి అందజేశారు. వారిని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా ఎదుర్కొని ఆలయానికి ఆహ్వానించారు. వార్షికోత్సవం సందర్భంగా దేవాలయ ప్రాంగణంలో సామూహిక పూజలు మరియు హెూమం వేద పండితులతో నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారిని పలువురు రాజకీయ నాయకులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆదివారం రోజున బోనాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ పూజ కార్యక్రమంలో స్థానిక బిజెపి పార్టీకి చెందిన చెరుకుపల్లి భరత సింహారెడ్డి, గొరిగే.బలప్ప, శ్రావణ్ కుమార్, వినయ్ కుమార్ గౌడ్, జేమ్స్, ఆలయ కమిటీ సభ్యులు బేకు నర్సింగ్ రావ్, బేకు అశోక్, బేకు దశరథ్, ముప్పిడి పూర్ణచందర్, ముప్పిడి వెంకటేష్, బేకు పాండు,ముప్పిడి ప్రసాద్ ముప్పిడి,వెంకటాచలం, వినోద్ కుమార్ లు పెద్ద ఎత్తున పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లో చేరికల జోరు.. బేజారవుతున్న ప్రతిపక్షాలు...





- రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారు.
- కరడు గట్టిన కాంగ్రెస్,బీజేపీ నాయకులు భారీగా బీఆర్ఎస్ పార్టీలో చేరుతుండడంతో జాతీయ పార్టీలు బేజారు..
- రెండో స్థానం కోసం బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పోటీ పడుతున్నాయని..
- అభివృద్ధి పథకాలు కొనసాగాలంటే తిరిగి బీఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తెచ్చుకోవాలని.
- ప్రతి ఇంటింటికి ప్రభుత్వ పథకాలు..
- ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి...

**చిలుకనాగర్ డివిజన్, సెప్టెంబర్ 2,(శుభ తెలంగాణ)** ప్రజలు ప్రతి పక్షాలను నమ్మరని ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. శనివారం చిలుకనాగర్ డివిజన్ నుండి బీజేపీ నుండి బీఆర్ఎస్ లోకి బీఎల్ఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలను కప్పి బీఆర్ఎస్ పార్టీ లో కి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలనను కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. కరడు గట్టిన బీజేపీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతుండడంతో జాతీయ పార్టీలు బేజారు అవుతున్నాయని చెప్పారు. దీంతో ఆ పార్టీలకు భారీ షాక్ తగులుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. రెండో స్థానం కోసం బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పోటీ పడుతున్నాయని ఆయన వివరించారు. పార్టీలు ముఖ్యం కాదని, అభివృద్ధి ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. ప్రతి పక్షాలను నమ్మి మోసపొవద్దని కోరారు. ఆ పార్టీలను నమ్మి మోసపోతే గోసపడుతారని ఆయన తెలిపారు. అభివృద్ధి పథకాలు కొనసాగాలంటే తిరిగి బీఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తెచ్చుకోవాలని కోరారు. కల్లి బొల్లి మాటలను నమ్మవద్దని ఆయన కోరారు. అధికారంలోకి రావడానికి అములు కాని మాటలను చెబుతున్నారని, ఆ పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బజారు అర్జున్, సత్య, నవీన్, శైలేష్, సాగర్, విక్కీ, ప్రవీణ్ ,హరికృష్ణ ,శివ, వినయ్, రాజేష్, ప్రభాకర్, కిరణ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# జనం మెచ్చిన జననేత వైయస్ రాజశేఖర్ రెడ్డి

- వలిగొండలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు
- భారీగా హాజరైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు



**శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని జననేత మాజీ ముఖ్య మంత్రివర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి వేడుకలు అంగరంగ వైభవంగా మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన జెడ్పిటిసి వాకిటి పద్మా అనంతరెడ్డి మాట్లడుతూ 1949లో జన్మించిన వైయస్సార్ 28 ఏళ్లకే ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారని 2004లో కాంగ్రెస్ పార్టీ ని గెలిపించి సీఎం అయ్యారు కాలంలో ఆరోగ్యశ్రీ పావలా వడ్డీ జలయజ్ఞం ఇందిరమ్మ ఇల్లు వ్యవసాయానికి ఉచిత విద్యుత్ లాంటి పథకాలతో సంచలనం సృష్టించారని, అందుకే జనాల మనసులో ఇప్పటికీ మరపురాని మహానేతగా ఆయన మిగిలిపోయారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పలుసం సతీష్ గౌడ్ పబ్బు శ్రీనివాస్ గౌడ్, మామిడి సత్తిరెడ్డి ఎలిమినేటి సురేష్, గ్రామ సర్పంచులు మండల నాయకులు బుర్ర నరసింహ, అహ్మద్ ,గుండు దానయ్య,సయ్యద్, దశరథ,గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.

## ఆడబిడ్డ వివాహానికి ఆర్థిక సహాయం

బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 2 శుభ తెలంగాణ :**ఆపదలో ఉండే వారికి ఎల్లప్పుడూ అండగా బియన్ రెడ్డి ట్రస్ట్ ఉంటుందని ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి అన్నారు. అందులో భాగంగా శనివారం యాచారం మండలంలోని నందివనపర్తి గ్రామానికి చెందిన బధ్రమోని సురేష్ సోదరి వివాహానికి బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి పదిహేను వేల రూపాయలు ఆడపడుచు వివాహానికి అందించడం జరిగింది. ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ..ఆడపిల్ల ఇంటికి భారం కాకూడదని అన్నారు. అలాగే నిరుపేదలకు సహాయం చేయడమే తన ట్రస్ట్ లక్ష్యం అన్నారు. పేద కుటుంబాలకు బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ ఎల్లప్పుడూ అండగా వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మేకం శంకర్, కాలనీ వాసులు నూకం శ్రీనివాస్,గ్రామ కరోబార్ నూకం మహేందర్ పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

సీనియర్ సివిల్ న్యాయ మూర్తి,సెక్రటరీ లీగల్ సర్వీస్ అధారిటీ డి.కిరణ్ కుమార్...




**మేడ్చల్ జిల్లా కోర్ట్,సెప్టెంబర్ 2,(శుభ తెలంగాణ)**జాతీయ లోక్ అదాలత్ సెప్టెంబరు 02 నుండి 09 వరకు నిర్వహిస్తున్న సందర్భంగా కక్షిదారులు రాజీ మార్గం ద్వారా తమ కేసులను పరిష్కరించుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మెన్,జిల్లా ప్రధాన న్యాయ మూర్తి బి.ఆర్ మధుసూదన్ రావు,జిల్లా సివిల్ సీనియర్ న్యాయమూర్తి,సెక్రటరీ జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ డి.కిరణ్ కుమార్ తెలిపారు. న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం మల్కాజిగిరి జిల్లా న్యాయ స్థాన భవన సముదాయంలో కేసులను పరిష్కరించేందుకు ఉచిత లోక్ అదాలత్ సత్వర కేసుల పరిష్కారం కొరకు నాలుగు బేంచీలను ఏర్పాటు చేసి పోలీసులు,న్యాయ సేవాధికార సంస్థ ఉద్యోగులు కక్షిదారులకు సత్వర కేసుల పరిష్కారం కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలియజేశారు. సివిల్,క్రిమినల్ కేసులు మోటారు ప్రమాద కేసులు,కుటుంబ వివాహ,బ్యాంకు రికవరీ,ఎక్సైజ్,కార్మిక తగాదా,చెక్ బౌన్స్,మున్సిపల్ కేసులతో పాటు ప్రజా ఉపయోగ కేసులు టెలిఫోన్,పోస్టల్ వంటి తదితర కేసులను జాతీయ లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకుని పెండింగ్ లో ఉన్న వాటిని రాజీకుదుర్చుకునే అవకాశాన్ని జాతీయ లోక్ అదాలత్ కల్పిస్తుందని పేర్కొన్నారు. ప్రజలంతా సెప్టెంబరు 09న నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో న్యాయ మూర్తులు జె.విక్రమ్,మహేష్ నాథ్,పూజ,వరుణ్ తేజ్,దిలీప్ కుమార్ నాయక్, చీరగ్ మెహతా,లక్ష్మి కళ,రాచకొండ పోలీస్ సిబ్బంది. న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ ద్వారా అన్నా చెల్లెళ్ల కు సత్వర న్యాయం కల్పించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ..




**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కోర్టు,సెప్టెంబర్ 2(శుభ తెలంగాణ)**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కోర్టు భవన సముదాయంలో జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా మల్కాజిగిరి జిల్లా ప్రధాన న్యాయ మూర్తి,ఛైర్మెన్ బి.ఆర్ మధుసూదన్ రావు,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఫ్రీ లోక్ అదాలత్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా మౌలాలి హౌసింగ్ బోర్డు కు చెందిన వాసావత్తుల వెంకటేశ్వర్ రావు పై ఏప్రిల్ నెలలో తమకు రావాల్సిన వాట కావాలంటూ లాలపేటలో నివాసం ఉంటున్న తాడేటి ఉదయేశ్వరి,కీసర మండలం నాగారం లో నివాసం ఉంటున్న ఆవుపాటి పుష్ప కుమారి లు తన అన్నపై వేసిన కేసు విషయంలో శనివారం జిల్లా సివిల్ న్యాయమూర్తి, సెక్రటరీ జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ డి.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో రాజీ కుదుర్చుకుని సత్వర న్యాయం పొందారు. ఈ సందర్భంగా న్యాయ మూర్తుల సమక్షంలో రాజీ కుదుర్చుకుని తన అన్నకు ఇద్దరు చెల్లెళ్ళు రాఖీ కట్టి సంతోషం వ్యక్తం చేశారు. ఇదే విధంగా కక్షిధారులు తమ కేసులను రాజీ మార్గంలో పరిష్కరించుకోవాల్సిందిగా జిల్లా న్యాయ సేవదికార సంస్థ తెలిపింది.

## నిరసన దీక్షలో పాల్గొన్న పాలకుర్తి నియోజకవర్గం అధ్యక్షులు హరగోపాల్

**శుభ తెలంగాణ :**ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ గారి ఆదేశాల మేరకు మెగా డీఎస్సీ కోసం పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షులు దేశగాని హరగోపాల్,ప్రశాంత్ మరియు నరేష్ అధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని కూల్ డ్రింక్ ఇచ్చి దీక్ష విరమింప చేసిన ఎన్ ఎస్ యు ఐ జనగామ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి గౌడ్లి ఈ సందర్బంగా జిల్లా అధ్యక్షులు మరియు నియోజకవర్గ అధ్యక్షులు మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో ఇప్పటివరకు విద్యార్థి నిరిద్యోగులకి ఎటువంటి న్యాయం చేయలేకపోయింది ఈ ప్రభుత్వం అన్నారు. ఇంత చాతకాని ప్రభుత్వానికి వచ్చే ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పి నిధులు, నియామకాలు, సాధించుకోవలంటే కాంగ్రెస్ పార్టీ గెలిస్తేనే అందరికి న్యాయం జరుగుతుందన్నారు. కాబట్టి యువకులు అంత ఈ సారి కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేసి పార్టీ ని అధికారంలోకి తీసుకొచే విధ్యంగా చేయలన్నారు.

## వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన గుండు దానయ్య గౌడ్

- గోకారం మాజీ సర్పంచ్ గుండు దానయ్య గౌడ్



**వలిగొండ సెప్టెంబర్ 2 శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లోని పులిగిల్ల గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి పురస్కరించుకొని నేడు ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోకారం మాజీ సర్పంచ్ గుండు దానయ్య గౌడ్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1949లో జన్మించిన వైఎస్ 28 ఏళ్లకే ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు 2004లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి సీఎం అయ్యారు ఆయన కాలంలో ఆరోగ్యశ్రీ పావలా వడ్డీ జల యజ్ఞం ఇందిరమ్మ ఇల్లు వ్యవసాయానికి ఉచిత విద్యుత్ లాంటి పథకాలతో సంచలనం సృష్టించారని ఆయన తెలియజేశారు. ఆయన చరిత్రలో ఒక మరుపురాని మహానేతగా గుర్తింపు పొందారని ఆయన తెలియజేశారు.

## ఘనంగా దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 2 శుభ తెలంగాణ :**జనహృదయనేత, పేద ప్రజల పెన్నిధి దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా సీఎల్పీ నాయకులు మల్లు భట్టి విక్రమార్క%ఓ% ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నాయకులు టీపీసీసి సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి గాంధీభవన్ లోని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఒక రాజకీయా ప్రజా శక్తి. రాజశేఖర్ రెడ్డి మరణించిన బ్రతికుండడానికి ఆరోగ్య శ్రీ పథకమే కారణం. ప్రతిపేద వాడికి వైద్యం ,విద్య అందేలా చేసిన ఘనత వైఎస్ ది. కానీ ఈ రోజు తెలంగాణ రాష్ట్రంలో 108 ,104 కనుమరుగైపోయ్యాయి. ఉమ్మడి రాష్ట్రం లో హైదరాబాద్ లో ఓ ఆర్ ఆర్ వేసి ట్రాఫిక్ లేకండ చేశారు. మెట్రో రైల్ పునదికి కారణం రాజశేఖర్ రెడ్డి. జలయజ్ఞం పేరుతో ప్రతి జిల్లాకి నీళ్లు వచ్చేలా చేశారు. రాజశేఖర్ రెడ్డి చేసిన అభివృద్ధి ప్రజల గుండెల్లో నిలిచిపోయింది. అందుకే రాజశేఖర్ రెడ్డి రాజు నుండి మహారాజు అయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ, పాల్వాయి స్రవంతి, ఈసీ శేఖర్ గౌడ్ మామ, వివిధ నియోజకవర్గాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# యాదవులకు సముచిత స్థానం కల్పించిన పార్టీ బి ఆర్ ఎస్

- రెడ్ల రాజ్యం కాంగ్రెస్ పార్టీలో ఉంది
- విలేకరుల సమావేశంలో యాదవ సంఘం నాయకులు

**శుభ తెలంగాణ :**బహుజన వాదం ముసుగులో డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య అనేక అరాచకాలకు పాల్పడ్డాడని.. తుంగతుర్తి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చెర్మన్ కోడి శ్రీను యాదవ్ మరియు మద్దిరాల మండల యాదవ సంఘం నాయకుడు వల్లపు రమేష్ యాదవ్ ఆరోపించారు. శనివారం మద్దిరాల మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతు...ప్రతిపక్షాలతో చేతులు కలిపి.. అన్నం పెట్టిన వారికే సున్నం పెడ్తున్నాడు.. మంత్రి జగదీష్ రెడ్డిని అకారణంగా బదనాం చేసే కుట్ర చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యాదవుల రాజకీయ ఎదుగుదలకు మంత్రి జగదీష్ రెడ్డి కారణం అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఉంటూ.. పార్టీని దెబ్బ తీయాలని చూసే వారు బారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.జానయ్య యాదవ్ మా యాదవ జాతికే మచ్చ తెచ్చే విధంగా జానయ్య తీరు ఉందన్నారు.అదేవిదంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో యాదవులను ఎమ్మెల్యేలు ఎంపీ, రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్, జిల్లా కార్పొరేషన్ చైర్మన్ ఇచ్చి యాదవులను గౌరవించిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ. అదే కాంగ్రెస్ పార్టీలో రెడ్ల రాజ్యం నడుస్తుంది, సూర్యాపేట లో చేస్తే దామోదర్ రెడ్డి కి, వాళ్ళ కొడుకు కి కావాలి టికెట్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి వాళ్ళ భార్య కి కావాలి, ఉత్తంకుమార్ రెడ్డికి వాళ్ళ భార్య పద్మావతి కి జనా రెడ్డి వాళ్ళ కొడుకి కావాలంటున్నారు. ఇప్పటికైనా మద్దిరాల మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులారా సిగ్గు శరం తెచ్చుకుని ఆత్మ పరిశీలన చేసుకోండి, శుక్రవారం ప్రెస్ మీట్ పెట్టి నోటికి ఏదో వస్తే అది మాట్లాడటం కాదు, వాస్తవాలు తెలుసుకొని మాట్లాడండి, నిన్న ప్రెస్ మీట్ లో మాట్లాడిన అతని సర్పంచ్ గా, మరొకరిని వార్డు సభ్యునిగా చేసిన పార్టీ కూడా బిఆర్ఎస్ పార్టీ నే అని మర్చిపోవద్దన్నారు. కనీసం అవగాహన లేకుండా మాట్లాడడం చాలా బాధాకరం. మీకు కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే కోదాడలో బొల్లం మల్లయ్య యాదవ్ నాగార్జునసాగర్ లో నోముల భగత్ యాదవ్ పైన కాంగ్రెస్ పార్టీ కూడా యాదవ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులను ప్రకటించే దమ్ముందా అని ప్రశ్నించారు. యాదవులను అణిచి వేస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ, యాదవులకు రాజకీయపరంగా కానీ ఆర్థికపరంగా కానీ మంచి చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ పై అవగాహన లేకుండా మాట్లాడడం విడ్డూరమన్నారు. ఇప్పటికైనా అవగాహనతో మాట్లాడండి ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే జనం కాంగ్రెస్ పార్టీ మీద తిరగబడతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సీనియర్ నాయకులు మేకల అరుణ్ యాదవ్, తీగల రవి యాదవ్,దగ్గుల సురేష్ యాదవ్, కోడి మహేష్ యాదవ్, అనిల్ యాదవ్, సాయి, వేణు తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే..



**శుభ తెలంగాణ :**కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ 50 చెక్కులను పిట్లం ఎంపీపీ కవిత విజయ్ 50 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల కోసం పనిచేసేటటువంటి ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం సీఎం కేసీఆర్ పేదల కోసం నిరంతరం పనిచేస్తూ వారి కనీస జీవన రమణ స్థాయి పెంచాలని ఆడబిడ్డల పెళ్ళిళ్ళు చేయడానికి కష్టం భారం కాకూడదని ఆలోచన చేసి కల్యాణ లక్ష్మి షాపింగ్ పేదలను ఆదుకుంటున్నా ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ఎల్లప్పుడు రైతుల పాలిట పేదల పాలిట ఎన్నంటే ఉంటూ సేవ చేస్తున్నారని వారిని మనం వినడు మరువకూడదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ లక్ష్మారెడ్డి, మరియు ఎంపీడీవో వెంకటేశ్వర్లు, చిన్న కొడప్ గల్ సింగిల్ విండో చైర్మన్ నారాయణరెడ్డి, మరియు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు, గౌరారం సర్పంచ్ అనసూయ శంకర్, గౌరారం గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షులు హనుమంతరావు పటేల్, మరియు పిట్లం మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మరియు లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.


## పలు గ్రామాలలో ఎమ్మెల్యే రెడ్యానాయక్ పర్యటన



**డోర్నకల్ సెప్టెంబర్ 2, శుభ తెలంగాణ :** దేశంలోని ఎక్కడ లేని పథకాలు తెలంగాణ రాష్ట్రంలోని సంక్షేమ పథకాలు ఫలాలు అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు గురువారం పర్యటనలో భాగంగా విస్సంపల్లి, తుమ్మల చెరువు తండా, చిన్న గూడూరు, గ్రామంలో పలు అభివృద్ధి పనులకు సర్పంచులు గ్రామ పార్టీ అధ్యక్షులు తో కలిసి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. కార్యకర్తలు ప్రజలు ఆట పాటలతో కోలాటాలతో ఘనంగా స్వాగతం పలికారు. ప్రతి గ్రామంలో రైతుబంధు రైతు బీమా ఉచిత విద్యుత్ రైతు రుణమాఫీ కెసిఆర్ కిట్ నిరుపేదలకు మూడు లక్షలతో గృహ లక్ష్మి పథకం క్రింద ఇండ్లు మంజూరి ఇస్తున్నామని అన్నారు , దళిత బంధు బిసి బందు లక్ష రూపాయలు ఇస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ వల్లూరి పద్మ వెంకట్ రెడ్డి, జెడ్పిటిసి మూల సునీత మురళీధర్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మంగపతి రావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రామ్ సింగ్, మండలం బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, సర్పంచులు విద్యులత వెంకటేశ్వర్లు, ఇస్లావత్ సరస్వతి హుస్సేన్, మల్లయ్య పార్టీ సీనియర్ నాయకులు పార్టీ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## రాబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపిస్తాం.

బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మల్లేష్.



**డోర్నకల్ సెప్టెంబర్ 2, శుభ తెలంగాణ :**పలు అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా చిన్నగూడూరు మండలం విస్సంపల్లి గ్రామంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన ప్రారంభోత్సవ చేసిన ఎమ్మెల్యే రెడ్యానాయక్,కు పుష్ప గుచ్చులు విచ్చి గజమాలతో ఘన స్వాగతం పలికిన సాయి శివణ్య హార్డ్వేర్ షాప్ ప్రొప్రైటర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కాంచనే పల్లి మల్లేష్,ఈ సందర్బంగా అయిన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని పథకాలు తెలంగాణ రాష్ట్రంలోని సంక్షేమ పథకాలు ఫలాలు అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ మరియు డోర్నకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే రెడ్యానాయక్ తోనే గ్రామ గ్రామాలు అభివృద్ధి జరుగుతున్నాయని అన్నారు. రాబోయే ఎన్నికలలో భారీ మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు

## బిఆర్ఎస్ కార్యకర్త పాడేమోసిన ఎమ్మెల్యే..

**శుభ తెలంగాణ :**కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని బోల్లక్ పల్లి గ్రామ సర్పంచ్ సావిత్రి భర్త రవీందర్ అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఉదయం మృతి చెందారు. ఆ విషయం తెలుసుకున్న జుక్కల్ నియోజకవర్గం ఎమ్మెల్యే హనుమంత్ సిందే మరియు పిట్లం మండల ఎంపీపీ కవిత విజయ్ పాడే మోశారు. అనంతరం వారికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తూ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటామని అధైర్య పడవద్దని భరోసా కల్పించారు. వారి అంత్యక్రియలు పిట్లం జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి మరియు వైస్ లక్ష్మారెడ్డి పిట్లం మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అన్నారం వెంకట్రాం రెడ్డి నునావత్ బాబు సింగ్ మరియు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు....



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 2 శుభ తెలంగాణ :** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో నియోజకవర్గం ఇంచార్జి నందగిరి సతీష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిధిగా తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి నేమూరి శంకర్ గౌడ్ గారు పాల్గొని సూరారం, షాపూర్, జగద్గిరిగుట్ట లో పార్టీ జెండా ఎగరేసి కేక్ కట్ చేసుకుని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు పార్టీ శ్రేణులు భారీగా పాల్గొన్నారు.

## మైసమ్మ ,మారెమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న పంజాల రామాంజనేయులు గౌడ్



**వలిగొండ సెప్టెంబర్ 2 శుభ తెలంగాణ :**భువనగిరి పట్టణ 23వ ఇందిరానగర్ లో నూతనంగా నిర్మించిన మైసమ్మ మారమ్మ దేవాలయల విగ్రహ ప్రతిష్టాపన మరియు కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పంజాల పంజాల రామాంజనేయులు గౌడ్, ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ ప్రమోద్ కుమార్ మరియు బర్రె జాంగిర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్ మరియు కాంగ్రెస్ నాయకులు గోదా శ్రీనివాస్ గౌడ్ భువనగిరి కాంగ్రెస్ నాయకులు ఎలిమినేటి కృష్ణారెడ్డి స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది

## డోర్నకల్ ప్రజల చూపు ప్రభాస్ నాయక్ వైపే..

- బీఆర్ఎస్ నాయకులను బిజెపిలో చేర్చుతున్న ప్రభాస్ నాయక్...
- చేరికలతో జోష్ నింపుతున్న ప్రభాస్
- స్థానికుడు, విద్యావంతుడు కలసి వచ్చే అవకాశం

**నర్సింహులపేట, శుభ తెలంగాణ :**సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న వేళ అన్ని ప్రధాన పార్టీలు అభ్యర్థుల ఎంపికలో తలమునకలయ్యాయి. ఇక బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ అందరికంటే ముందుగా 115 స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసి ముందంజలో ఉండగా, బిజెపి, కాంగ్రెస్ అగ్ర నేతలు కూడా ఆయా పార్టీల అభ్యర్థుల ఎంపిక కోసం కసరత్తు ప్రారంభించాయి. ఈ నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కీలకమైన డోర్నకల్ నియోజకవర్గంలో బిజెపి టికెట్టు ఎవరికి దక్కుతుందోననే చర్చ జరుగుతుంది. ఈ నియోజకవర్గం నుంచి రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు బానోత్ ప్రభాస్ నాయక్ ఆయన పార్టీలో చేరినప్పటి నుంచి డోర్నకల్ లో బిజెపి దూకుడు పెంచిందని చెప్పవచ్చు. చేరిన నాటి నుంచి నియోజకవర్గంలో తనకంటూ పట్టు సాధించేటట్లుగా పలు పార్టీల నుండి భారీగా చేరికలతో దూకుడు పెంచారు. యువకుడిగా, స్థానికుడిగా, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా, విద్యావంతుడుగా, పార్టీ కార్యక్రమాల్లో చురుక్కునే చురుగ్గా పాల్గొనే నాయకు



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**వలిగొండ సెప్టెంబర్ 2 శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని లింగరాజు పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త చాట్ల మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న భువనగిరి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పంజాల రామాంజనేయులు గౌడ్ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మాజీ ఎంపీపీ అడుగు సత్యనారాయణ చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వలిగొండ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, పబ్బు సురేందర్,పంజాల రమేష్, మైసయ్య, కొత్తపల్లి దశరథ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## టేకులపల్లి లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి 14 వర్ధంతి

**శుభ తెలంగాణ :**ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి టేకులపల్లి మండల కేంద్రం లొ మరియు సులానగర్, రాజశేఖర్ రెడ్డి పూల మలా వేసి ఘనంగా నివాళులు అర్పించి వారు కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలను అంటే వారు ముఖ్యమంత్రి ఉన్నప్పుడు రైతు ఒకే దాఫలో రైతు ఋణ మాఫీ ఉచిత విద్యుత్ ఇందిర్మ ఇల్లు ఉచిత విద్య, మహిళాల డ్వాక్రా ఋణలు విద్యార్థుల కు పిజ్ రెహమెంట్స్ చేసిన ఘనత వారికే దక్కుతుంది అని కొనియాడినారు . ఈ కార్యక్రమం లొ టీపీసీసి కార్యదర్శి, ఇల్లందు నియోజకవర్గం సినియర్ కాంగ్రెస్ నాయకులు భూక్యా మంగీలాల్ నాయక్, మండల అధ్యక్షులు భూక్యా దేవా నాయక్, %ాజ% సెల్ జిల్లా కన్వీనర్ రసమళ్ళ నరసయ్య, మహిళా అధ్యక్షురాలు ఆకారపు స్వప్న, మండల ఉప అధ్యక్షులు వీసం శ్రీనివాస రావు, ఉండేటి దేవరాజు, బల్లెం ప్రకాష్, అంగోతు నమోదర్ నాయక్,భూక్యా లక్ష్మణ్ నాయక్ లవుడియా అర్జున్ తదితరులు పాలొగొన్నారు.



# జి.హెచ్.ఎం.సి. పరిధిలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పండుగ...

- పేదల సొంతింటి కల నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కి దక్కుతుంది కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి ఎమ్మెల్యేలు....
- నిరుపేదల ఆత్మగౌరవానికి ప్రతీక డబుల్ బెడురూమ్ ఇండ్లు - ఎమ్మెల్యే కె.పి.వివేకానంద....



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 2 శుభ తెలంగాణ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బహదురుపల్లి లో డబుల్ బెడ్ రూమ ఇళ్ల పంపిణి కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మంత్రివర్యులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్యే కె పి వివేకానంద్, కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణ రావు, తో కలిసి ఇళ్లను పంపిణి చేసారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్ల పథకాన్ని ప్రారంభించింది. సకల సౌకర్యాలతో వాటిని నిర్మించి.. దశలవారీగా అర్హులైన పేదలకు లాటరీ ద్వారా ఎంపిక చేసి పంపిణీ చేస్తున్నది.గ్రేటర్‌లో ఒకేరోజు 11, 700 గృహాలను 24 నియోజకవర్గాలకు చెందిన లబ్ధిదారులకు అందజేసింది. ఇందులోభాగంగానే ఒక్కో నియోజకవర్గం నుంచి 500 మంది లబ్ధిదారులను బహదూర్‌పల్లిలో 1700 లబ్ధిదారులకు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ చేతుల మీదుగా ఇండ్ల పంపిణీ చేసారు.నిరుపేదల సొంతింటి సాకారం సాధ్యమా అని విమర్శించినా ప్రతిపక్ష పార్టీలకు ముఖ్యమంత్రి కేసిఆర్ పేదవారి సొంతింటి కల సాకారం చేస్తూ వారి విమర్శలను తిప్పి కొట్టారు. నిరుపేదలు ఆత్మ గౌరవంతో బతకడంతో పాటు మహా నగరంలో ఖరీదైన సొంతింటి కలను నెరవేర్చుకునే అదృష్టాన్ని కల్పించిందని. ప్రజలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. అలాగే డబుల్ బెడ్ రూమ ఇళ్ల పంపిణి విషయంలో తప్పుడు ప్రచారాలను, దళారుల నమ్మరాదని. లబ్దిదారులను ర్యాండమైజెషన్ సాఫ్ట్ వేర్ ద్వారా లక్కీ డ్రా తీసి వారికి ఈ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ప్రభుత్వం కేటాయించనుందిఅని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కలెక్టర్ డి.అమోయ్ కుమార్ , జి.హెచ్.ఎం.సి కమిషనర్ రోనాల్డ్ రాస్ , కార్పొరేటర్ జి.లాస్య నందితా, బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా డబల్ ఇండ్ల ఎంపిక..

- 15 రోజుల్లో రెండవ ఫేస్ పంపిణీ...
- దశలవారిగా అందరికీ కేటాయింపు...
- విపక్షాలవి అర్థం లేని ఆరోపణలు...
- ఎల్బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి..



**ఎల్బీనగర్, సెప్టెంబర్ 02 శుభ తెలంగాణ :**ఎల్బినగర్ నియోజకవర్గ పరిధిలో మొదటి విడతగా 500 మందిని డబల్ బెడ్ రూమ్స్ ఇండ్లు లాటరీ పద్ధతిలో ఎంపిక చేశారు. శనివారం లబ్ధిదారులకు ఎల్బినగర్ సర్కిల్ కార్యాలయంలో వారికి మంజూరు అయిన ప్రతాప్ సింగారం వరకు వెళ్ళడానికి బస్సులు ఏర్పాటు చేయడం జరిగింది. శనివారం ఎల్బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఎల్బినగర్ సర్కిల్ కార్యాలయం వెళ్లి డబల్ ఇండ్లు మంజూరు అయిన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డబల్ బెడ్ రూమ్స్ ఇండ్లలో ఎలాంటి అవకతవకలు ఆస్కారం లేకుండా పారదర్శకంగా ఎంపిక చేశామని తెలిపారు. ఎల్బినగర్ నియోజకవర్గనికి దాదాపు 4752 ఇండ్లు మంజూరు కావడం జరిగింది అని తెలిపారు.పేదల ఆత్మగౌరవ ప్రతీకగా నిర్మిస్తున్న డబల్ ఇండ్లపై ప్రతిపక్షాలవి అర్థంలేని ఆరోపణలు అని తెలిపారు. ఎవరు ఎన్ని విమర్శలు చేసిన తెలంగాణ ప్రభుత్వం పేదలకు నీడ కల్పించేందుకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లతో పాటు స్వంత స్థలం ఉన్న వారికి గృహలక్ష్మీ పథకం క్రింద మూడు లక్షలు అందిస్తుంది అని తెలిపారు. బల్దియా పరిధిలో అర్హులైన ప్రతి ఒక్క పేదలకు విడతాలవారిగా ఇండ్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఒక ఇంటి నుంచి రెండు లేదా ఎక్కువ దరఖాస్తులు, మరికొంత మంది సొంత ఇండ్లు ఉన్న దరఖాస్తు చేసుకోవడం జరిగింది అని తెలిపారు. విటన్నింటిని ర్యా%శీ%ధంగా ప్రక్షాళన చేయడం జరిగిందని తెలిపారు. నిజమైన అర్హులైన ప్రతి ఒక్క పేదవారికి ఇండ్లు ఇప్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం డివిజన్ మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్, ఎల్బినగర్ సర్కిల్ల డిప్యూటీ కమిషనర్లు దశరథ, రవీందర్, గడ్డిఅన్నారం డివిజన్ బారాస పార్టీ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, సీనియర్ నాయకులు మహేందర్ యాదవ్,బేర బాలకిషన్, ఆనంద్ గౌడ్,ఆశిష్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి దిక్సూచి వైఎస్ రాజశేఖర్ రెడ్డి


కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర రెడ్డి వర్ధంతి వేడుకలు



**నర్సింహులపేట, శుభ తెలంగాణ :**నర్సింహులపేట మండలంలోని వంతడుపుల గ్రామంలో పేదల పెన్నిధి ఆశాజ్యోతి తెలుగు రాష్ట్ర అభివృద్ధి ప్రదాత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు అలువాల మధు గ్రామ పార్టీ అధ్యక్షులు కమటం వెంకన్న మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నాయాలో విద్యా వైద్యం అనేక రకాలుగా అభివృద్ధి చెందిందని పేదోడికి వైద్యం అందించిన ఘనత రాజశేఖర్ రెడ్డికి దక్కిందని కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి నేటికి తెలంగాణలో కనపడుతుందని వారు పేర్కొన్నారు.
ప్రాంతాలకు అతీతంగా డోర్నకల్ నియోజకవర్గంలో గురుకుల పాఠశాలలను కొరవి లో ఏకలవ్య గురువుల పాఠశాలను మరియు వివిధ ప్రభుత్వ ఆసుపత్రులను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కట్టించిన వేయాలి డోర్నకల్ నియోజకవర్గంలో వారి సేవలు చిరస్మరణీయమని వారన్నారు.ఈ వేడుకలో లింగన్న,ఉపేందర్,మల్లేష్, విలేం

## దివంగత మహానేతకు ఘన నివాళి

- పేద ప్రజల గుండెచప్పుడు సంక్షేమభివృద్ధికి చిరునామా
- రాజన్న ప్రజల గుండెల్లో చెరగని సంతకం
- రాజన్న నిన్ను ఈ నేల ఎప్పటికీ మరువదు
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్
- వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



**శుభ తెలంగాణ :**ఈరోజు నెల్లికుదురు మండలంలో స్థానిక గెస్ట్ హౌస్ లో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి,14వ వర్ధంతి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, ఆధ్వర్యంలో.. జరుపుకోవడం జరిగింది.మండల అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, మాట్లాడుతూ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు రాజశేఖర్ రెడ్డి,ఆశయాల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేయాలని వైయస్ రాజశేఖర్ రెడ్డి, చేసిన అభివృద్ధి పనులను గుర్తు చేసుకుంటూ మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో... నెల్లికుదురు మండల కిసాన్ సెల్ అధ్యక్షులు సాలు పూర్ణచందర్, మరియు మైనార్టీ మండల నాయకులు ఎండి మౌలానా,వీరన్న నాయక్, సీనియర్ నాయకులు ఆకుల కొమురయ్య,ఆకుల నరసయ్య, మరియు పయ్యావుల బిక్షం, కొక్కు జగ్జీవన్,గుగులోత్ రాము,కిషన్,మైబు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణం పోయినా టోల్ ప్లాజా కి భూములు ఇవ్వం

- 32 కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి
- భూములు కోల్పోతే జీవనం సాగించేది ఎట్లా అని ప్రశ్నిస్తున్న బాధితులు
- టోల్ గేట్ ప్లాజా ని వేరే ప్రదేశాన్ని మార్చండి అని వేడుకుంటున్న బాధితులు

**టేకులపల్లి శుభ తెలంగాణ :** ప్రాణాలు సైతం వదిలేస్తాము కానీ భూములు ఇచ్చే ప్రసక్తే లేదని 32 మంది రైతులు తెగేసి చెప్తున్నారు. ఎన్ హెచ్ 930పి రహదారి విస్తరణ పనులలో భాగంగా సులానగర్ సమీపాన టోల్ గేట్ ప్లాజా నిర్మించడానికి 30 నుండి 40 ఎకరాల వరకు వ్యవసాయ భూమి అవసరం ఉండడంతో భూమిని కలిగి ఉన్న రైతులు ఇవ్వడానికి అంగీకరించడం లేదు. కానీ స్థానిక ఎమ్మార్వో మాత్రం ఎట్టి పరిస్థితుల్లో భూములు ఇవ్వాల్సిందేనని రైతులను బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. భూములను కోల్పోతున్న రైతులు మాత్రం మాకు వేరే మార్గం లేదని ఈ భూమిని వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని మా పిల్లలను చదివించుకుంటున్నామని మేము ఈ భూములను కోల్పోతే మేము జీవించడం ఎలా అని అధికారులను ప్రజాప్రతినిధులను బాధిత రైతులు ప్రశ్నిస్తున్నారు. మా తాతలు మా నాన్నలు మేము మా పిల్లలు ఈ భూమిని నమ్ముకుని జీవనం సాగిస్తున్నామని కనుక మా భూములను మేము ఇచ్చే పరిస్థితిలో లేమని మరోచోట టోల్ గేట్ ప్లాజాను ఏర్పాటు చేసుకోవాలని 32 మంది రైతులు కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. మాకు ఇప్పటివరకు ఎటువంటి సమాచారం కానీ నోటీసులు కానీ ఇవ్వకుండా సర్వే చేయడానికి మా భూములపై రెవెన్యూ అధికారులు వస్తున్నారని ఇదెక్కడి న్యాయం ఇదెక్కడి పాలన అని బాధితులు తలలు పట్టుకుంటున్నారు.



**నాన్ ట్రైబ్స్ అని అధికారులు బెదిరిస్తున్నారు**

బొడ్డు అశోక్ మాట్లాడుతూ మా కుటుంబానికి మూడు ఎకరాల వ్యవసాయ భూమి మాత్రమే ఉందని దానిని టోల్ గేట్ ప్లాజా కింద ఇవ్వాల్సిందేనని టోల్ గేట్ ప్లాజా కి అడ్డుపడుతున్నావని స్థానిక ఎమ్మార్వో బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. నీ సినిమా డైలాగులు ఆపమని నువ్వు నాన్ ట్రైబ్స్ వా అని అడుగుతూ ఎట్టి పరిస్థితుల్లో భూములు ఇవ్వాల్సిందేనని ఎమ్మార్వో అన్నారని ఆరోపించారు. అలాగే డిపార్ట్మెంట్ కి తన ఫోన్ నెంబర్ ఇచ్చి అధికారులతో మాట్లాడించారని అన్నారు. భూములు ఇచ్చే పరిస్థితి వస్తే పురుగు మందు తాగి కుటుంబ సమేతంగా చస్తామని మా శవాలపై టోల్ గేట్ ప్లాజాని నిర్మించుకోవాలని అన్నారు.

**ఎక్కడికి వెళ్లి బతకలేము**

ధరావత్ బాలు నాయక్ మాట్లాడుతూ మా తాతలు మా నాన్నలు మేము మా పిల్లలు ఈ భూమిని నమ్ముకుని ఈ భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నామని ఈ భూమిని కోల్పోతే ఎక్కడికి వెళ్లాలో ఏ పని చేయాలో తెలియడం లేదని మేము ఏ పని చేసుకుని బ్రతకాలని మా పిల్లలను ఎలా పోషించాలని నాకు చదువు సంధ్య లేదు తెలిసిన పని వ్యవసాయం ఈ భూమిని కోల్పోయి కూలి పని చేస్తూ బతకలేనని కనుక మమ్మల్ని కరుణించి ఇక్కడ టోల్ గేట్ ప్లాజా నిర్మించొద్దని అధికారులకి ప్రజాప్రతినిధులకి రెండు చేతులు జోడించి వేడుకుంటున్నాను. ప్రాణాలు సైతం వదిలిస్తాము గాని భూమిని ఇచ్చే ప్రసక్తే లేదని అన్నారు.

**ఎమ్మార్వో కొండపల్లి కృష్ణవేణి ని వివరణ కోరగా**

నేషనల్ హైవే 930 పి రోడ్డు విస్తరణలో టోల్ గేట్ ప్లాజా నిర్మాణానికి ఎన్ హెచ్ ల్యాండ్ ఆక్యువేషన్ ప్రకారం సర్వే కి వెళ్ళామని దానికి రైతులు నిరాకరిస్తున్నారని కొంతమంది రైతులు వచ్చి ల్యాండ్ సర్వే చేసుకోని మాకు డబ్బులు ఇప్పించాలని అంటున్నారని అన్నారు. ఈ సర్వేలన్నీ జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో ఉంటాయని నేను చేయడానికి ఏమీ లేదని నేను ఎవరిని ఏమీ అనలేదని సమాధానం ఇచ్చారు. మేము సర్వే చేసి రిపోర్టు మాత్రమే పంపిస్తామని అన్నారు.

## నూతన ప్రిన్సిపాల్ గా ఏ శ్రీనివాస్ రెడ్డి

- శాలువాతో సత్కరించిన అధ్యాపకుల బృందం



**నెల్లికుదురు మండల శుభ తెలంగాణ :**స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నెల్లికుదురు నూతన ప్రిన్సిపాల్ గా ఏ శ్రీనివాస్ రెడ్డి, శనివారం నాడు బాధ్యతలు స్వీకరించారు. గతంలో మలక్ పేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జూనియర్ లెక్చరర్ గా విధులు నిర్వర్తించి పదోన్నతి పై ప్రిన్సిపాల్ గా నెల్లికుదురు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వచ్చారు. ఈ సందర్భంగా నూతన ప్రిన్సిపాల్ ను తెలంగాణ ప్రభుత్వ అధ్యాపకుల సంఘం ( టీజీఎల్ఏ )బాధ్యులు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం అనిల్ కుమార్, జిల్లా అధ్యక్షులు డాక్టర్,ఏ సుధాకర్ మరియు సంఘ నాయకులు కె సతీష్, డి శ్రీనివాస్,ఎల్ మహేందర్, ఘనంగా సత్కరించారు.

## లోక్ అదాలత్ ద్వారా అన్నా చెల్లెళ్ల కు సత్వర న్యాయం కల్పించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ..

**శుభ తెలంగాణ :**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కోర్టు భవన సముదాయంలో జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా మల్కాజిగిరి జిల్లా ప్రధాన న్యాయ మూర్తి,ఛైర్మెన్ బి.ఆర్ మధుసూదన్ రావు,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రీ లోక్ అదాలత్ ను నిర్వహించారు.ఈ సందర్భంగా మౌలాలి హౌసింగ్ బోర్డు కు చెందిన వాసావత్తుల వెంకటేశ్వర్ రావు పై ఏప్రిల్ నెలలో తమకు రావాల్సిన వాట కావాలంటూ లాలపేటలో నివాసం ఉంటున్న తాడేటి ఉదయేశ్వరి,కీసర మండలం నాగారం లో నివాసం ఉంటున్న ఆవుపాటి పుష్ప కుమారి లు తన అన్నపై వేసిన కేసు విషయంలో శనివారం జిల్లా సివిల్ న్యాయమూర్తి, సెక్రటరీ జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ డి.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో రాజీ కుదుర్చుకుని సత్వర న్యాయం పొందారు.ఈ సందర్భంగా న్యాయ మూర్తుల సమక్షంలో రాజీ కుదుర్చుకుని తన అన్నకు ఇద్దరు చెల్లెళ్ళు రాఖీ కట్టి సంతోషం వ్యక్తం చేశారు.

# అరకు టు ముంబై... గంజాయి రవాణా గుట్టు రట్టు..

**15 లక్షల విలువ చేసే 70 కిలోల గంజాయిని సీజు..**

**ఇద్దరు నిందితులు అరెస్ట్..**

**ఎల్బీనగర్, సెప్టెంబర్ 02 శుభ తెలంగాణ :**గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరిని ఎల్బీనగర్ ఎస్వోటి, పోచంపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి 15 లక్షల విలువ చేసే 70 కిలోల గంజాయిని సీజ్ చేశారు. రాచకొండ కమిషనర్ డీఎస్. చౌహాన్, ఎస్ఓటి డీసీపీ మురళీధర్ తో కలిసి ఎల్బీనగర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు తెలిపారు. పక్కా సమాచారం మేరకు శనివారం తెల్లవారుజమున జూలూరు క్రాస్ రోడ్డు వద్ద మాటు వేసిన ఎల్బీనగర్ ఎస్ఓటి అధికారులు, పోచంపల్లి పోలీసులు ముంబై నివాసి దేవ్ రాజ్ పవార్, పూణే నివాసి సచిన్ సుభాష్, షిండేలను అరెస్ట్ చేసి వారి నుంచి 70 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దాంతో పాటు రెండు సెల్ ఫోన్లు సీజ్ చేశారు. విచారణలో వైజాగ్ లోని అరకు ప్రాంతం నుంచి కిలో 8 వేల రూపాయలకు కొన్నట్టు తెలిసింది. అనంతరం గంజాయి అమ్మిన వ్యక్తితో వాహనాన్ని సమకూర్చుకొని జూలూరు క్రాస్ రోడ్డు వద్ద దిగినట్టు వెల్లడైంది. తమ నుంచి గంజాయి కొనే వ్యక్తి కారు పంపిస్తా అని చెప్పిన నేపథ్యంలో ఈ ఇద్దరు అక్కడ ఎదురు చూస్తుండగా సమాచారం అందుకున్న పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఇద్దరు గంజాయిని ముంబైలో కిలో 20 వేల రూపాయలకు అమ్ముతున్నట్టు విచారణలో వెల్లడైంది.

**200 కేజీల గంజాయి.. రూ.50 వేలు సీజ్..**

అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు, ఎల్బీనగర్ ఎస్ఓటి పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో రాచకొండ ఎస్ఓటి పోలీసులు భారీగా గంజాయిని పట్టుకున్నారు. గంజాయి తరలిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందడంతో సెర్చ్ ఆపరేషన్ చేశారు. ఈ ఆపరేషన్‌లో అంతరాష్ట్ర గంజాయి ముఠా పట్టుబడింది. 200 కేజీల గంజాయితో పాటు రూ.50 వేలు సీజ్ చేసినట్లు



రాచకొండ సీపీ చౌహాన్ తెలిపారు. నిందితులు రాకేష్ చౌహాన్, బజరంగ్ సింగ్, పవన్, సమీర్‌రామ్ అరెస్ట్ చేసినట్లు సీపీ చౌహాన్ చెప్పారు. ఏవోబీ నుంచి రాజస్థాన్‌కు గంజాయి తరలిస్తున్న గంజాయి ముఠాగా పోలీసులు గుర్తించారు. మరో కేసులో దేవరాజ్ పవార్, సచిన్, సుభాష్ షిండేలను కూడా అరెస్ట్ చేసినట్లు సీపీ చౌహాన్ పేర్కొన్నారు. గంజాయి తరలిస్తున్నట్లు అనుమానం వస్తే సమాచారం అందించాలని తెలిపారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఆరోగ్య శిబిరాలను స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని చర్లపాలెం సర్పంచ్ సట్ల నాగలక్ష్మి తెలిపారు.




**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :**శనివారం మండలంలోని చెర్లపాలెం గ్రామంలో బాలవికాస ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు.
ఆరోగ్య శిబిరంలో మహిళల ఆరోగ్య సమస్యలు, బీపీ, షుగర్ తదితర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు.
సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని, పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలని సూచించారు.
గురుకుల పరుగుల జీవితంలో ప్రజలు ఆరోగ్యం పై దృష్టి సారించడం లేదని, శారీరక శ్రమ లేకపోవడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు.
ఈ కార్యక్రమంలో వైద్యులు నిఖత్, సిబ్బంది స్వరాజ్యం, కృష్ణవేణి, సుభాష్, మోయిన్ పాషా, రాజేష్, సెంటర్ మేనేజర్ యెల్లు రమ, మండల కోఆర్డినేటర్ మద్దెల రమ ప్రతినిధులు శైలజ, శోభ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుపై రైతులు దృష్టి సారించాలి-ఏడీఏ శోభన్ బాబు

ఆయిల్ ఫామ్ సాగుపై దృష్టి సారిస్తే అధిక లాభాలు పొందవచ్చని మరిపెడ ఏడీఏ శోభన్ బాబు తెలిపారు.



**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :**మండలంలోని వెంకటాపురం గ్రామంలో ఆయిల్ ఫామ్ పంటను శనివారం వ్యవసాయ అధికారులు పరిశీలించారు.
రైతులకు పలు సూచనలు చేశారు. పత్తి, వరి పొలాలను సందర్శించి చీడపీడల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ....
ఆయిల్ పామ్ పంటను ఒకసారి వేసుకుంటే 4వ సంవత్సరం నుండి 25 సంవత్సరాల వరకు రైతుకు స్థిరమైన ఆదాయాన్ని వస్తుందన్నారు. 1993 యాక్ట్ ప్రకారం ఈ పంటకు ప్రభుత్వం పంటకు చట్టబద్ధత కల్పించడమే కాకుండా ఈ పంటకు నెల నెల ధర నిర్ణయించి ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు.
ఒక మొక్క పూర్తి ధర రూ. 193 అయితే ఇందులో రూ. 173 సబ్సిడీ ఇచ్చి కేవలం రూ. 20 ఒక మొక్కను రైతులకు సరఫరా చేస్తుందన్నారు. డ్రిప్ ఇరిగేషన్ ద్వారా సన్న చిన్న కారు రైతులకు 90 శాతం , ఎస్సీ ఎస్టీ రైతులకు 100 శాతం, ఐదెకరాల పైబడిన పెద్ద రైతులకు 80 శాతం సబ్సిడీ ఇచ్చి పంట సాగు చేసేలా ప్రభుత్వం ప్రోత్సహకాలిస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి రవితేజ, రైతులు పాల్గొన్నారు

# అధిష్టానం అవకాశం ఇస్తే భువనగిరి ఎమ్మెల్యే బరిలో ఉంటా: పచ్చిమట్ల శివరాజ్ గౌడ్



**వలిగొండ సెప్టెంబర్ 2 శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో రాష్ట్ర నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ తన చాంబర్ ఆఫీసులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తాను 20 సంవత్సరాల నుండి ప్రజలకు సేవ చేసుకుంటూ ప్రజల మధ్యనే ఉన్నాను రెండుసార్లు,నాగిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ గా ప్రజలకు సేవ చేసి, 2009 లోనే భువనగిరి,నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసిన అనుభవం ఉన్నది,బీసీ వారికి అవకాశం ఇస్తే అధిష్టానమేరకు ఎమ్మెల్యేగా పోటి చేస్తాను అధిష్టానం ఎవరికి టికెట్ ఇచ్చినా పార్టీ నిర్ణయం ప్రకారం నేను పార్టీకి పనిచేస్తాను ఏది ఏమైనా భువనగిరి గడ్డమీద కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే మా లక్ష్యం అని మాట్లాడారు,తెలంగాణలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. తెలంగాణలో వచ్చే ప్రభుత్వం కాంగ్రెస్, మళ్లీఇందిరమ్మ,రాజ్యం వస్తుంది,అప్పుడే బడుగు బలహీన వర్గాల వారు అభివృద్ధి చెందుతారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి సుక్క స్వామి, జిల్లా నాయకులు ఆదినారాయణ, ఆర్.టి.ఐ జిల్లా చైర్మన్ మహేష్ నాయక్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా వల్మీడి రాములోరి గుడి ప్రతిష్ఠాపన ఉత్సవాలు








**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :**ఆది కావ్యం రామాయణాన్ని రాసిన వాల్మీకి పుట్టిన ఊరుగా ప్రతీతి చెందిన వల్మీడి గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి విగ్రహాల పున: ప్రతిష్ఠాపన, ఆలయ పునః ప్రారంభ కార్యక్రమాలు అత్యంత వైభవోపేతంగా, అంగరంగ వైభవంగా జరగాలి. ఎలాంటి లోటుపాట్లు లేకుండా, భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి. పాలకుర్తి అత్యంత చారిత్రాత్మక ప్రాంతం. చరిత్రలో నిలిచిపోయే విధంగా వల్మీడి రామాలయ నిర్మాణం ఉంది. అయోధ్య, భద్రాద్రికి మించిన చరిత్ర వల్మీడి ది. సీతా రాముడు ఇక్కడ నివాసమున్నడట. ఆది కావ్యం రాసిన వాల్మీకి ఇక్కడి వాడు కావడం మన అదృష్టం. ఇందుకు తగ్గట్లుగా ఇక్కడ రామాలయం నిర్మించబడింది. ఘనమైన చరిత్రకు సాక్షిగా, దేవాలయం విరాజిల్లుతుంది అని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఇందుకు భారీ ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఉత్సవాలకు తరలి వచ్చే భక్తుల కోసం అన్ని సదుపాయాలను కల్పిస్తున్నం. అని చెప్పారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లపై గత నెల 22న, 30న సమీక్ష చేసిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మరోసారి సెప్టెంబర్ 2వ తేదీన వల్మీడి గుట్ట మీద సమీక్ష చేశారు. ఈ సమీక్షకు దేవాదాయశాఖ కమిషనర్ అనిల్ కుమార్, జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. స్వయంగా ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి, దేవాలయంలో పూజలు చేసి, వేదాశీర్వచనం తీసుకున్నారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో అధికారులతో అంశాల వారీగా సమీక్షించారు. అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఇంకా జరగాల్సిన ఏర్పాట్లపై అధికారులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. నిర్ణీత సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లుజరగాలని ఆదేశించారు.
ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ, ఆది కావ్యంగా కీర్తినందుకున్న రామాయణాన్ని రాసిన వాల్మీకి వల్మీడికి చెందిన వాడుగా చరిత్ర చెబుతున్నది. రాములోరి గుడి మీద రాముడు, సీత ఉండేవారట. ఈ పక్కనే మహాకవి పాల్కురికి సోమనాథుడు, సహజకవి బమ్మెర పోతనల జన్మస్థానాలున్నాయి. ఇంత పురాతన సాహిత్య చరిత్ర ఉన్న ప్రాంతం ఈ భూమి మీద మరోటి లేదు. ఇంత గొప్ప చారిత్రాత్మక ప్రాంతానికి మనమంతా వారసులం. ఈ వల్మీడి రాములోరి గుట్ట మీద స్వయంభుగా వెలసిన శ్రీ సీతారామచంద్ర స్వామిదేవాలయాన్ని పునః ప్రారంభిస్తున్నాం. ఆలయంలోని విగ్రహాల పునఃప్రతిష్టాపన కార్యక్రమాలు ఈ నెల 1వ తేదీన ప్రారంభం అయ్యాయి. 4వ తేదీన శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా వల్మీడి శ్రీ సీతారామచంద్ర స్వాముల వారి విగ్రహాల పున: ప్రతిష్టాపన జరగనుండగా, అత్యద్భుతంగా తీర్చిదిద్దిన, కొత్తగా నిర్మించిన దేవాలయాన్ని సీఎం కెసిఆర్ ప్రారంభించనున్నారు. అదే రోజు మంత్రులు హరీష్ రావు, ఇంద్రకరణ్ రెడ్డి, సత్యవతి రాథోడ్, శ్రీనివాస్ గౌడ్, ఇతర ప్రజా ప్రతినిధులు రానున్నారు. ఈ కార్యక్రమాలకు సకుటుంబ సపరివార సమేతంగా తరలి రావాలని ప్రజలకు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మరోసారి పిలుపునిచ్చారు. ఇక్కడ ప్రతి ఏటా శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి. వల్మీడీలో తలంబ్రాలు పడిన తర్వాతనే భద్రాచలంలో తలంబ్రాలు పడతాయని ప్రతీతి. ఇంత గొప్ప దేవాలయాన్ని పునరుద్ధరించి పూర్వవైభవం తేవాలని సంకల్పించాను. సీఎం కేసీఆర్ గారు అండగా నిలిచారు. అడిగిన వెంటనే నిధులు ఇచ్చి ప్రోత్సహించారు. ఐదు కోట్ల రూపాయలతో శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ పునరుద్ధరణ కార్యక్రమం ప్రారంభమైందని మంత్రి తెలిపారు.
దేవాలయానికి చేరిన విగ్రహాలు, ఉత్సవ విగ్రహాలు
ఇలా ఉండగా గత కొద్ది రోజులుగా పాలకుర్తి నియోజకవర్గం లోని పలు ప్రాంతాలలో వాహనాలపై ఊరేగిస్తున్న ఉత్సవ విగ్రహాలు తిరిగి దేవాలయానికి

- వల్మీడి లో రేపే (సోమవారం) శ్రీ సీతా రామచంద్రస్వామి దేవాలయంలో విగ్రహాల పున: ప్రతిష్ఠాపన, దేవాలయ పున: ప్రారంభం
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- దేవాలయానికి చేరిన విగ్రహాలు, ఉత్సవ విగ్రహాలు
- ప్రారంభమైన పున: ప్రతిష్ఠాపన కార్యక్రమాలు
- యాదాద్రి కి ఉపయోగించిన గ్రానైట్ తోనే వల్మీడి దేవాలయ నిర్మాణం
- దాదాపు 10 వేల టన్నుల గ్రానైట్ ఉపయోగం
- చరిత్రలో నిలిచిపోయే విధంగా దేవాలయం
- శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్న స్థలాలను పరిశీలించిన మంత్రి
- అధికారులతో మరో మారు సమీక్షించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు
- హాజరైన దేవాదాయ కమిషనర్ అనిల్ కుమార్, కలెక్టర్, కలెక్టర్లు, ఆయా శాఖల అధికారులు

చేరుకున్నాయి. మరోవైపు పూర్వ విగ్రహాల శుద్ధి కార్యక్రమం ముగిసింది. వాటిని కూడా గుట్ట పైకి తెచ్చి పున: ప్రతిష్టాపనకు సిద్ధంగా ఉంచారు.
ప్రారంభమైన పున: ప్రతిష్ఠాపన కార్యక్రమాలు
1వ తేదీననే దేవాలయ పున ప్రారంభం దేవాలయంలోని విగ్రహాల పున ప్రతిష్టా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. రుత్వికులు వేద బ్రాహ్మణులు శాస్త్రోక్త0గా ఆయా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.
యాదాద్రి కి ఉపయోగించిన గ్రానైట్ తోనే వల్మీడి దేవాలయ నిర్మాణం
ఇల వైకుంఠపు రంగా నిర్మించిన యాదాద్రి గుడి నిర్మాణానికి ఉపయోగించిన గ్రానైట్నే వాల్మీడీ దేవాలయ నిర్మాణానికి సంబంధిత కాంట్రాక్టర్ నరసింహారెడ్డి ఉపయోగించారు. దాదాపు 10 వేల టన్నుల గ్రానైట్ ఉపయోగం జరిగిందని ఆయన తెలిపారు. కాగా, చరిత్రలో నిలిచిపోయే విధంగా దేవాలయం నిర్మాణం పూర్తయిందని ఆయన వివరించారు.
శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్న స్థలాలను పరిశీలించిన మంత్రి
ఇదిలా ఉండగా అదే రోజు నిర్వహించనున్న పలు కార్యక్రమాల శంకుస్థాపనలు ప్రారంభాలు జరిగే స్థలాలను మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జిల్లా కలెక్టర్లు ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. మిషన్ భగీరథ అతిథి గృహం, సోమనాథ స్మారక నిర్మాణం, హరిత టూరిజం హోటల్ నిర్మాణ స్థలాలను మంత్రి స్వయంగా చూశారు.
ఈ సమీక్ష సమావేశంలో హాజరైన దేవాదాయ కమిషనర్ అనిల్ కుమార్, కలెక్టర్ శివ లింగయ్య, అడిషనల్ కలెక్టర్లు రోహిత్ సింగ్, డిసిపి సీతారాం, ఏసిపి సురేష్ కుమార్, వివిధ శాఖల అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు దేవస్థానం పాలకవర్గం, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

## నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఝాన్సీ రెడ్డి



**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :**కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు హనుమండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. పట్టణంలోని 11వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తొర్రూరు మాజీ వార్డు సభ్యుడు జంజీరాల మనోహర్- శ్రావణి దంపతులతో పాటు బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు చెందిన సుమారు 200 మంది కార్యకర్తలు కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారికి ఝాన్సీ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం ప్రజలకు మరింత సేవలు అందించడం కోసమే అమెరికా విలాసవంతమైన జీవితాన్ని వదిలి వచ్చానని చెప్పారు.రాబోయే ఎన్నికల్లో ప్రజలు తనకు అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు.మంత్రి ఎర్రబెల్లిని పాలకుర్తి నుండి సాగ పంపెందుకు పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిదేళ్లు పూర్తయినప్పటికీ నేటి వరకు గ్రామాలలో వైద్య విద్య రంగాల్లో అభివృద్ధికి నోచుకోలేదని ఆరోపించారు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని తలంపుతో కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేస్తే కెసిఆర్ కుటుంబ పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు తెలంగాణ పేరు చెప్పి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాటలను ప్రజలు నమ్మరని, కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం, పాలకుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రతి కార్యకర్త సైనికుల పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ నిరంజన్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు జక్కుల రాంరెడ్డి,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, నాయకులు చెవిటి సధాకర్, చిత్తలూరి శ్రీనివాస్, బిక్షం గౌడ్, భాస్కర్ రెడ్డి, కుశాల్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**వలిగొండ సెప్టెంబర్ 2 శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని లింగరాజు పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త చాట్ల మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న భువనగిరి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పంజాల రామాంజనేయులు గౌడ్ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మాజీ ఎంపీపీ అడుగు సత్యనారాయణ చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వలిగొండ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, పబ్బు శ్రీనివాస్,పంజాల రమేష్, మైసయ్య, కొత్తపల్లి దశరథ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మరపురాని మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి

- గోలిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు కంచి రాములు



**వలిగొండ సెప్టెంబర్ 2 శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లోని పులిగిల్ల గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి పురస్కరించుకొని నేడు ఆయన చిత్రపటానికి గోలిగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కంచి రాములు పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1949లో జన్మించిన వైఎస్ 28 ఏళ్లకే ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు 2004లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి సీఎం అయ్యారు ఆయన కాలంలో ఆరోగ్యశ్రీ పావలా వడ్డీ జల యజ్ఞం ఇందిరమ్మ ఇల్లు వ్యవసాయానికి ఉచిత విద్యుత్ లాంటి పథకాలతో సంచలనం సృష్టించారని ఆయన తెలియజేశారు. ఆయన చరిత్రలో ఒక మరుపురాని మహానేతగా గుర్తింపు పొందాలని ఆయన తెలియజేశారు.

# చెట్టుకు ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య..



**శుభ తెలంగాణ :** కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని తిమ్మనగర్ గ్రామానికి చెందిన బేగరి రవి 28 తండ్రి గంగారం తన ఇంట్లో పంట చేను కావాలి అనే విషయంపై ఇంట్లో తన భార్య ప్రియాంకతో గొడవపడి క్షణిక ఆవేశంలో తన పంట పొలం దగ్గర సెల్కా సేను ఓర్రె లో గల చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందినట్లు తన అన్న ఎడ్ల సాయిలు తెలిపారు. ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పిట్లం ఎస్ఐ విజయ్ కొండ తెలిపారు. మృతునికి ఇద్దరు కుమారులు ఒక కూతురు ఉన్నారని వారు తెలిపారు.

Edited, Printed, Published & Owned by Sri ChandraShekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :ChandraShekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com